# 10

# శిరస్సునే అంటిపట్టుకొని యుండుట

## కొలొస్సయులకు 2:16-23

ధర్మశాస్త్ర శాసనములు రద్దుచేయబడినవనియు సకల దుష్ట శక్తులు ఓడింపబడినవనియు స్పష్టంచేసిన తదుపరి (2:8డి మరియు 10బి గూర్చిన చర్చను చూడుము), పౌలు తర్కబద్ధమైన తుది అభిప్రాయమును తెలియజెప్పుచున్నాడు. వారు ఈ శాసనములను అనుసరించుట వారికి తప్పనిసరైనది కాదనియు లేదా వారు మానవ కల్పిత మతపరమైన సాంప్రదాయములను పాటించవలసినదేనని ఇతరులు వారిని బలవంతము చేయాల్సిన అవసరంలేదనియు ఆయన కొలొస్సయులకు చెప్పాడు.

### ధర్మశాస్త్రమునకు బదులుగా క్రీస్తును అనుసరించుట (2:16, 17)

**16కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమవాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. 17ఇవి రాబోవువాటి ఛాయయేగాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది.**

**"కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమవాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి" (2:16)**

ప్రారంభములోనున్న కాబట్టి (*oun*) అను పలుకు ఈ ప్రకటనను, దాని ముందటి ప్రకటనలను ఒక ముగింపుగా గుర్తించుచున్నది. ఇతరులు వారికి తీర్పు తీర్చుచున్నట్లుగా వారిని విమర్శించుటతో నిమిత్తము లేకుండా వారు యేసు బోధలను అభ్యసించుచు, దేవుని ఎలా సంతోషపెట్టగలరో తెలిసికొనుటకు కొలొస్సయులు యేసును చూడాలని పౌలు ఉద్బోధించాడు.

ధర్మశాస్త్రములోని ఆజ్ఞలను మరియు సామాజిక ఇతర నిబంధనలను పాటించకుండా విడిచిపెట్టుట ద్వారా క్రైస్తవులు మరీ విపరీతంగా ప్రవర్తించుచున్నారని బహుశా కొలొస్సయిలో కొందరు విశ్వాసులు, ముఖ్యంగా యూదీయ నేపథ్యంగలవారు, అనుకొనియుండవచ్చును. కొలొస్సయులు వీటికి యిక ఏమాత్రమును బద్ధులైయుండలేదు. ఏలయనగా, వారు ఇప్పుడు యేసు ఆధీనము క్రింద మాత్రమే ఉన్నారు. వారు ధర్మశాస్త్రమును లేదా వారే స్వయంగా కల్పించుకొనిన నిబంధనలను అనుసరించినందునుబట్టి వారిని దండించగోరిన ఒక సమాజమునకు కాదు కానీ యేసుకే లోబడవలసినవారై యున్నారు.

16వ వచనములోని వ్యాఖ్యానమునకు దారి తీసిన అంతకు మునుపటి ప్రకటనలలో కొలొస్సయులు ఎందుకు యేసును మాత్రమే అనుసరంచవలెనో విశదముచేయు హేతు నిధి కలదు:

- బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి (2:3).
- ఆయన దైవత్వమునకు సంపూర్ణతయైయున్నాడు (2:9).
- కొలొస్సయులు ఆయనయందు పరిపూర్ణులై యున్నారు (2:10ఎ).
- సమస్త ప్రధానులకును అధికారులకును ఆయనే శిరస్సైయున్నాడు (2:10బి).
- వారు బాప్తిస్మం ద్వారా ఆయనయందు సున్నతి చేయబడిరి (2:11, 12).
- బాప్తిస్మము ద్వారా వారు సజీవులుగా చేయబడిరి మరియు వారి పాపములు క్షమింపబడినవి (2:13).
- ఆయన ధర్మశాస్త్ర శాసనములను మేకులతో సిలువకు కొట్టి, వాటిని తుడిచివేసాడు (2:14).
- ఆయన ప్రధానులను మరియు అధికారులను నిరాయుధులనుగా చేసాడు (2:15).

కొలొస్సయులు ధర్మశాస్త్ర నిబంధనల చేత నియంత్రింపబడకూడదు లేక దుష్టుని పెత్తనం ఆధీనములోనున్న అధికారుల క్రింద ఉండకూడదని పౌలు చెప్పుచున్న తన తుది అభిప్రాయమునకు, విస్తృతమైన సందర్భమునకు బదులుగా, వెనువెంట నున్న సందర్భము మూలాధారమై యుండవచ్చును. ధర్మశాస్త్రము ఎత్తివేయబడినదనియు, విరోధముగ నున్న సమస్త శక్తులు ఓడింపబడినవనియు ఆయన 2:13–15లో బోధించాడు. యేసు, ఆయన చేసిన కార్యము ద్వారా వాటి శక్తిని రూపుమాపి వాటి అధికారముపై విజయమును సమకూర్చాడు గనుక, కొలొస్సయులు ఆయన సంపాదించిన స్వతంత్రమును ఆనందంగా అనుభవించవచ్చును.

ఇంతకు ముందటి వాదోపవాదములను నివేదించిన తరువాత, మానవ అధికారము – అది ధర్మశాస్త్రమే కావచ్చు లేదా మానవ కల్తి నిబంధనలే కావచ్చు – అట్టి అధికారము చేత వారిపై బలవంతముగా రుద్దబడిన నియమములకు కొలొస్సయులు ఎందుకు కట్టుబడియుండనసరం లేదో పౌలు ఇంకా కొన్ని కారణమలు చూపించుచున్నాడు.

కొలొస్సయుల నిర్దిష్టమైన కొన్ని ఆహారపానీయములను మాత్రమే సేవింపవలెనని నిర్బంధింపబడి యుండలేదు. ఆహార పదార్థములన్నియు పవిత్రములై యున్నవని యేసే బోధించాడు (మార్కు 7:19). సరికదా ఈ క్రైస్తవులు యూదీయ ఉత్సవములను పాటించవలెననిగాని, యూదీయ అమావాస్య పండుగను ఆచరింపవలెననిగాని నిర్బంధింపబడలేదు, లేక సబ్బాతును విశ్రాంతి దినముగా ఆచరింపవలెనని ఆజ్ఞాపింపబడలేదు. వారు ఈ ఆజ్ఞలన్నిటి నుండి స్వతంత్రులై యుండిరి మరియు ఇటువంటి విషయములలో ఇతరులు (వారికి) తీర్పు తీర్చువారైయుండకుండునట్లు తగు జాగ్రత్త వహించవలసి యుండిరి. "తీర్పు తీర్చుట" (*krinō*) అను క్రియా పదమునకు, ఈ సందర్భములోను ఇదే విధమైన ఇతర వాక్యభాగములలోను పౌలు వాడుచున్నట్లుగా, "ప్రతికూలంగా తీర్పు తీర్చు, నిందించు" అను సందర్భార్థము ఇవ్వబడవలసి యుండును. "కాగా మనమికమీదట ఒకనినొకడు తీర్పు తీర్చకుందము" అని వ్రాస్తూ, విభిన్నమైన ఆహారపదార్థములను తినుటకు సంబంధించిన క్రైస్తవస్వాతంత్ర్యమును ఆయన ప్రకటించాడు (రోమీయులకు 14:13ఎ; చూడుము రోమీయులకు 14:3, 4; 1 కొరింథీయులకు 10:29). ఆహారపదార్థములను గూర్చి చెప్పుచూ, "ఏదియు నిషేదింపతగినది కాదు" అని కూడా పౌలు రచించాడు (1 తిమోతి 4:3–5).

యేసుకున్న అధికారమునుబట్టి మరియు ఆయన చేసిన కార్యము ద్వారా, కొలొస్సయిలోని సహోదరులు ఈ అభ్యాసములను పాటించవలసిన నిబద్ధత నుండి విడుదల చేయబడిరి. ఈ కారణమును బట్టి, ఇతరులెవరైనను వారికి పౌరుషముగా తీర్పు తీర్చకుండునట్లు, వారిని గ్రహించకుండునట్లు, లేక కొన్ని వాడుకలను పాటించకూడదని వారు ఎన్నుకొన్నట్లయితే వారిని బాధ్యులు చేయకుండునట్లు చూచుకొనవలెను. పాటించుటకు లేదా పాటించకపోవుటకు ఎంపికచేసుకొను హక్కు వారికుండినది. పేర్కొనబడిన ఏ విషయములోనైనను వారి స్వతంత్రమును సద్వినియోగము చేసికొనుట ఇతరులకు అభ్యంతరము కలుగజేసినట్లయితే లేక అమలులో లేని ఆచరణను తోటి క్రైస్తవులు తప్పుడు కారణములనుబట్టి ఆచరింపవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, వారికున్న స్వతంత్రమును వదులుకొని వాటిని అభ్యసించు పని కల్పించుకొనకూడదు (రోమీయులకు 14:13–15, 19–21; 1 కొరింథీయులకు 8:8–13). ఇది ఇలా ఉండగా, మరొక ప్రక్క, క్రొత్త ఒడంబడికలో చేర్చబడని అభ్యాసములను వారు పాటించవలెనని వారిని బలవంతము చేయుట ద్వారా క్రీస్తునందున్న వారి స్వతంత్రమును ఇతరులు అపహరించకుండునట్లు కూడ చూచుకొనవలెను.

ధర్మశాస్త్ర శాసనములను మరియు క్రీస్తు వలన కలుగని ఇతర వాడుకలను వారిపై బలవంతముగా రుద్దువారిని ఈ క్రైస్తవులు ఎలా ఎదుర్కొనవలెనో పౌలు ప్రదర్శించాడు. తీతుకు సున్నతి చేయవలసినదే యని పట్టుబట్టిన యూదామతవాదులైన క్రైస్తవులు స్వాధికార స్వరంతో పలుకుచుండిన ఆజ్ఞారూపకమైన ఆదేశమునకు లోబడుటకు ఆయన నిరాకరించాడు (గలతీయులకు 2:3–5). కొలొస్సయిలోని యూదీయ క్రైస్తవులు ధర్మశాస్త్ర వాడుకలను పాటించుటకు లేదా బలవంతముగా రుద్దుటకు ఎవరికిని ఎటువంటి హక్కైనను లేదు. మానవులు కల్పించిన నియమనిబంధనమునకు వారు లోబడవలసినదే యని క్రైస్తవులు కోరబడినప్పుడు, అవి యిక మీదట హాని కలిగించని నిషేధాచారములుగా ఉండవు. కాగా భవిష్యత్తులో అవి అమలుచేయబడునట్లు హానికరమైన నియంతల చేత బలవంతముగా రుద్దబడిన నిబంధనలౌతాయి.

ఈ సాంస్కృతిక కట్టుబాట్లను పాటించుటకు కొలస్సయులకు అది తప్పనిసరైనదై యుండినట్లయితే లేక వారు బలవంతము చేయబడి యుండినట్లయితే, వారిని యేసు విడుదల గావించిన అదే శక్తులచేత వారు లోపరచుకొనబడినవారౌదురు. యేసు దుష్ట శక్తులపై సాధించిన విజయము వలన కలుగు మేళ్లను వారు పొందినవారౌదురు.

పౌలు ఒక పట్టికగా రచించిన కట్టుబాట్లు తాత్కలిక విషయములపై మాత్రమే ఏలుబడి చేసినవి. అవి ఒక ఛాయయై యుండినవే కానీ నిజములు కావు. అవి నిరుపయోగమై ఛాయగానే నిలిచిపోవును, అప్పుడు వాస్తవమైనది క్రైస్తవులు అనుసరించవలసిన నిజమైన అంశమౌతుంది.

కొలొస్సయులు తినకూడదు, త్రాగకూడదని లేదా వేడుకలను జరిపించుకొనకూడదని, అమావాస్య దినమును ఆచరింపకూడదని, సబ్బాతు దినము పాటించకూడదని పౌలు చెప్పుచుండలేదు. ముఖ్యంగా, ఈ ఆచరణలు ఆచరించుటకు సహోదరులు కట్టుబడినవారై యుండలేదనియు వారు ఈ వాడుకలన్నిటిని పాటించుట లేదా పాటించకపోవుట విషయములో ఇతరులు వారికి పౌరుషముగా తీర్పు తీర్చకుండునట్లు తగు జాగ్రత్త వహించవలెననియు ఆయన చెప్పుచుండెను. ఈ విషయములు రక్షణ సంబంధితమైనవి కావు, గనుక కొలొస్సయులు

వారి సొంత విచక్షణాధారంగా ప్రవర్తింపవచ్చును. వారి ఆచరణలు బలహీనుడైన తోటి సహోదరునికి అభ్యంతరము కలిగించునంత వరకు, ఈ విషయములను ఎంపిక చేసుకొనుటకు వారు స్వతంత్రులై యుండిరి (రోమీయులకు 14:1–21; 15:1–3; 1 కొరింథీయులకు 8:8–13; 10:23–33; గలతీయులకు 4:10 చూడుము). ఈ కట్టుబాట్లకు కొలొస్సయులు కట్టుబడినవారైయున్నట్లయితే అది అసంబద్ధమైన అంశమైపోతుంది, ఏలయనగా యేసు వాటిని కొట్టివేసి వాటిని బలవంతముగా రుద్దుటకు ప్రయత్నించుచుండినవారిని ఆయన ఓడించాడు.

ఈ ఆచరణలను పౌలు ఉదాహరణములుగా ఉపయోగించాడు. కొలొస్సయులు పాటించవలసినదేనని వారిని ఇతరులు బలవంతము చేయుటకు ఆస్కారముండిన ఆచరణలన్నిటిని ఆయన చేర్చలేదు. తన దృక్పథమును సోదాహరణంగా చిత్రీకరించునట్లు, ఆచరించుటకు ఇశ్రాయేలీయులకు తప్పనిసరై యుండినవి కానీ క్రైస్తవులు పాటించవలసిన అవసరంలేని ఐదు ఆచరణలను పౌలు తన పట్టికలో చేర్చాడు. ఈ మూడు ఆచరణలు – “పండుగలు,” “అమావాస్య దినములు” మరియు “సబ్బాతు దినములు” – LXX లో (హోషయా 2:11; యెహెజ్కేలు 45:17). ఇదే వరుస క్రమములో పేర్కొనబడినవను వాస్తవము పౌలు ధర్మశాస్త్రము గూర్చి మాటలాడుచుండినను అభిప్రాయమునకు బహుశా అదనపు ప్రాధాన్యత నిచ్చుచుండవచ్చును. అతి ముఖ్యముగా, ఇదే జాబితా మరొక చోట ఉన్నది. కానీ భిన్నమైన వరుసక్రమములో ఉన్నది (1 దినవృత్తాంతములు 23:31; 2 దినవృత్తాంతములు 2:4; 31:3). పౌలు చేత పేర్కొనబడిన ఐదు ఆచరణలన్నియును ధర్మశాస్త్రములో చేర్చబడయుండినవి.

16వ వచనములోని పట్టికలో రెండు వర్గీకరణమలున్నవి, అవి (1) శరీరము లోపలికి తీసికొనబడు విషయములకును (2) ప్రత్యేక యూదీయ పండుగలు మరియు దినములను పాటించుటకును వర్తించునవై యున్నవి. వీటిలో నైతిక వర్తన, ఆధ్యాత్మికాభివృద్ధి, లేక క్రైస్తవ ఆరాధనకు సంబంధించిన విషయమలు లేవు. క్రీస్తును వెంబడించువారు తమ శరీరములను వారి ఆధీనములో ఉంచుకొనుచు లౌకికమైన అభ్యాసములకు దూరముగా నుండవలెను (రోమీయులకు 12:1–3; 1 కొరింథీయులకు 6:19, 20; 2 కొరింథీయులకు 7:1). తగుమాత్రం జాగ్రత్త వహించుచు గడపబడుచుండిన నీతి నియమములతో కూడిన జీవితమును పౌలు నిరుత్సాహపర్చలేదు. విశేషంగా, వారిపై బలవంతముగా భారమువేయవలెనని ఇతరులు వెదుకుచుండిన అభ్యాసములకును వారు దేవునితో కలిగియున్న సంబంధమునకును ఎటువంటి సంబంధము లేదని ఆయన కొలొస్సయులకు తెలియజెప్పుచుండెను.

**ఆహార పానీయములు.** దేవుడు ఇశ్రాయేలీయులకు ఆహారపానీయముల గూర్చిన నిబంధనలిచ్చాడు. ధర్మశాస్త్రములో, ఇశ్రాయేలీయులు తినదగినవేమిటో మరియు తినకూడనివేమిటో దేవుడు నిర్దిష్టముగా సూచించాడు (లేవీయకాండము 11:1–47; ద్వితీయోపదేశకాండము 14:3–21). ఈ ఆహార నియమములను యేసు ఈ క్రింది విధంగా చెప్పుచు తొలగించాడు: “వెలుపలి నుండి మనుష్యుని లోపలికి పోవునదేదియు వాని నపవిత్రునిగా చేయజాలదని మీరు గ్రహింపకున్నారా? అది వాని హృదయములో ప్రవేశింపక కడుపులోనే ప్రవేశించి బహిర్భూమిలో విడువబడును; ఇట్లు అది భోజనపదార్థములన్నిటిని పవిత్రపరచును” (మార్కు 7:18బి, 19; అపొస్తలుల కార్యములు 10:10–16 చూడుము).

కడవరి దినములలో ప్రజలు విశ్వాస భ్రష్టులై కొన్ని వస్తువులు తినదగినవికావని చెప్పుదురనియు, అయితే ఈ నిషేధమును క్రైస్తవులు తప్పనిసరిగా పాటించవలెనను నియమమేది లేదనియు పౌలు హెచ్చరించాడు (1 తిమోతి 4:1–4). పౌలు రోమీయులకు వ్రాసిపంపిన సందేశములో, ఏయే ఆహార వస్తువులను తినవచ్చునో, తినకూడదో ఎన్నుకొనుటకు క్రైస్తవులకు స్వేచ్ఛ ఇవ్వబడినదని ఆయన వ్రాసాడు (రోమీయులకు 14:5, 6, 13–15, 20, 21). స్పష్టముగా, వారి ఆహారపానీయములలో క్రైస్తవులు పరిమితము చేయబడినవారు కాదు. "దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు" (రోమీయులకు 14:17).

ద్రాక్షారసము లేదా మద్యము సేవించుట గూర్చి ధర్మశాస్త్రములో అతి తక్కువగా తెలియజేయబడియున్నది. ద్రాక్షారసము లేదా మద్యము సేవించు విషయములో యాజకుడు విముఖంగా ఉండవలెను (లేవీయకాండము 10:9). నాజీరు చేయబడినవారు మద్యముగాని, ద్రాక్షారసపు చిరకనుగాని, ద్రాక్షపళ్లనుండి తయారుచేయబడిన పానీయములనుగాని త్రాగకూడదు (సంఖ్యాకాండం 6:3). ఆమె ఒక కుమారుని, సంసోనును, కనును గనుక ఎటువంటి మద్యమునైనను పుచ్చుకొనకూడదని మానోహ భార్య ఆదేశింపబడినది (న్యాయాధిపతులు 13:4, 7, 14). మద్యమును అపరిమితముగా సేవించుట ఎల్లప్పుడు ఖండింపబడినది (సామెతలు 20:1; యెషయా 5:11; 28:1).

**పండుగలు.** తప్పనిసరిగా ఆచరింపబడాల్సిన అసంఖ్యాకమైన పండుగలు ధర్మశాస్త్రములో చేర్చబడి యుండినవి (ద్వితీయోపదేశకాండము 16:16; 2 దినవృత్తాంతములు 8:13).

(1) పులియని రొట్టెల పండుగ (నిర్గమకాండము 23:15; 34:18; లేవీయకాండము 23:6), ఇది పస్కా పండుగ అని పిలువబడినది (లేవీయకాండము 23:5; ద్వితీయోపదేశకాండము 16:1–6), దేవుడు వారిని ఐగుప్తు బానిసత్వమునండి విడిపించిన విషయమును జ్ఞాపకంచేసికొంటూ ఇశ్రాయేలీయులు దీనిని ఒక స్మారకోత్సవ పండుగగా జరుపుకొనవలెను (నిర్గమకాండము 12:24–27). దేవుడు కుటుంబములోని తొలిచూలు సంతానమును సంహరింపలేదు కానీ ద్వారబంధములపై రక్తము పూయబడి యుండిన ఇశ్రాయేలీయుల గృహములను దాటివెళ్లాడని వారు స్మరణకు తెచ్చుకొనవలెను (నిర్గమకాండము 12:22, 23). పులియని రొట్టెను ఆరగించుట కూడ ఈ ఆచరణలో భాగమై యుండినది (నిర్గమకాండము 12:14–20; 13:6–8).

(2) వారముల పండుగ (నిర్గమకాండము 34:22; ద్వితీయోపదేశకాండము 16:10), పంట కోయుటకు మొదలు పెట్టిన దినము నుండి ఏడు వారములు లెక్కింపవలసియుండినందు వలన ఇది ఈ పేరుతో పిలువబడినది (ద్వితీయోపదేశకాండము 16:9), మరియు కోత పండుగ లేక ప్రథమ ఫలముల పండుగ అని కూడ పిలువబడినది (నిర్గమకాండము 23:16; 34:22; సంఖ్యాకాండము 28:26). క్రొత్త నిబంధనలో, ఇది "పెంతెకొస్తు" (అపొస్తలుల కార్యములు 2:1) పండుగ, అని పిలువబడినది, అనగా "ఏబది దినముల పండుగ" అని అర్థము ఏలయనగా ఈ పండుగను పస్కా తరువాత ఏబది దినముల తరువాత ఆచరింపవలెను (లేవీయకాండము 23:15, 16).

(3) పర్ణశాలల పండుగ (లేవీయకాండము 23:34; ఎజ్రా 3:4), ఇతర అనువాదములలో (KJV; NKJV). ఇది గుడారముల పండుగ అని వ్రాయబడియున్నది. వారు అరణ్యములో

సంచరించుచుండిన నలుబది సం॥లు వారు గుడారములలో నివసించిన విషయమునకు జ్ఞాపకార్థముగా ఇశ్రాయేలీయులు కొమ్మల చేత నిర్మింపబడిన గుడారములలో ఇశ్రాయేలీయులు నివసింపవలసియుండినది. ఈ పండుగ ఆచరింపబడుచుండిన మొదటి దినమున మరియు ఎనిమిదవ దినమున ఎవరును ఏ పనియు చేయకూడదు (లేవీయకాండము 23:39).

(4) పారసీక దేశ రాజైన అహష్వేరోషు దినములలో హామాను పన్నిన పన్నాగము ప్రకారముగా, వారు సమూలంగా నాశనము చేయబడకుండునట్లు యూదీయ ప్రజలను ఎస్తేరు తప్పించిన తదుపరి పూరీము పండుగ ఆరంభమయ్యింది (ఎస్తేరు 9:26–28).

యూదులు ఆచరించవలసిన ఇతర ప్రత్యేక దినములు కూడ ఉండినవి. ఏడవ నెల మొదటి దినమున, ఇశ్రాయేలీయులు బూరలు ఊదుచు జంతువులను మరియు ధాన్యమును అర్పణలుగా అర్పింపవలెను (లేవీయకాండము 23:23–25; సంఖ్యాకాండము 29:1–6). పాపపరిహార్థ దినము (లేవీయకాండము 16:3–34; 23:27–32), ఇప్పుడు **యోమ్ కిప్పూర్** అని పిలువబడుచున్నది. యూదీయ నూతన సంవత్సరము, రోష్ హాశనాహ్ అని అటుతరువాత పిలువబడినది, ఇది ఒక ఉత్సవముగా జరుపుకొనబడుట బబులోను చెర సమయంలో ప్రారంభమై యుండవచ్చును (యెహెజ్కేలు 45:18; నిర్గమకాండము 12:2 చూడుము). సంవత్సరములోని మొదటి మాసము **నీసాను** అని పిలువబడినది (ఎస్తేరు 3:7).

**నెలవంక.** ఇశ్రాయేలీయులు చాంద్రమాన సంవత్సర పంచాంగమును అనుసరించుచుండిరి; గనుక నెలవంక, నెల లోని మొదటి దినమున వచ్చుచుండినది, అప్పుడు వారు దేవునికి వారి వారి అర్పణలు అర్పింపవలెను (సంఖ్యాకాండము 10:10; 28:11). నెలవంక దినమునకు సంబంధించినాచరణలను వారు పాటించవలసిన దినము ఇదే (కీర్తనలు 81:3; యెషయా 1:14; యెహెజ్కేలు 46:3; హోషేయా 2:11; ఆమోసు 8:5; బహుశ 1 సమూయేలు 20:18; 2 రాజులు 4:23 కూడ అయియుండవచ్చును/ చూడుము).

**సబ్బాతు.** ఇశ్రాయేలీయులు ప్రతివారములోని ఏడవ దినమును ఆ వారములోని సబ్బాతు దినముగా పాటించారు, ఇది వారములోని మొదటి దినమునకు ముందటి దినమై యుండినది (మత్తయి 28:1; మార్కు 16:1, 2; లూకా 23:56; 24:1; యోహాను 20:1). “సబ్బాతు” అనగా “మానుకొనుము, పాటుపడుట నుండి విరమించుకొనుట” అని అర్థము. సబ్బాతు దినమున ఏ పనియైనను చేయుటకు అనుమతింపబడలేదు (నిర్గమకాండము 20:8–10; ద్వితీయోపదేశకాండము 5:12–15). సబ్బాతు దేవునికిని ఇశ్రాయేలు ప్రజలకును, అనగా “ఇశ్రాయేలు”గా పేరు మార్చబడిన వాడైన (ఆదికాండము 35:10), యాకోబు సంతతివారికిని మధ్య ఒక ఒడంబడికయై యుండినది (నిర్గమకాండము 31:14–16). దేవుడు దానిని వారు ప్రశాంతముతో విశ్రాంతిగా ఉంటూ దేవుడు వారిని ఐగుప్తు బానిసత్వం నుండి విడుదల చేసాడని జ్ఞాపకము చేసికొనుటకు ఒక ప్రత్యేకమైన చిరస్మరణీయ దినముగా ప్రతిష్ఠించాడు (ద్వితీయోపదేశకాండము 5:12–15). ఆయన సృష్టిని సృజించునప్పుడు ఏడవ దినమున విశ్రమించాడు గనుక ఆయన ఈ దినముగా ఏర్పరచుకొన్నాడు (నిర్గమకాండము 20:11).

సబ్బాతు దినమును విశ్రాంతి దినముగా ఆచరింపవలెనను ఆజ్ఞను దేవుడు సీనాయి పర్వతముపై ఇచ్చాడు (నిర్గమకాండము 20:8–10). ఈ దినమున ఎవడైనను ఏదైనను పనిచేసినట్లయితే వాడు మరణించవలసినదే (నిర్గమకాండము 31:14). దేవుడు ఈ దినమును

విశ్రాంతి దినముగా ప్రత్యేకించాడు, ఒక ఆరాధన దినముగా కాదు. ఇశ్రాయేలీయులు బబులోను చెరలో ఉన్నప్పుడు, వారు సబ్బాతు దినమున లేఖనములను పఠించు నిమిత్తము సమాజమందిరములలో కూడుకొనుటకు మొదలుపెట్టారు. అట్లయినప్పటికిని, అదొక దినము ఆరాధనా దినము కాదు, కానీ విశ్రాంతి తీసికొనుచు, ప్రార్థనలు చేసికొనుచు, లేఖనములను చదువుకొనుచుండు దినమై యుండినది (అపొస్తలుల కార్యములు 15:21).

వారం వారం వచ్చే సబ్బాతు దినములే కాక, ప్రతి ఏడవ సంవత్సరమును ఒక సబ్బాతు సంవత్సరముగా పాటించవలెనని కూడ ఇశ్రాయేలునకు ఆజ్ఞాపింపబడినది. ఈ సబ్బాతు (ఏడవ) సంవత్సర కాలములో వారు పొలములను సాగుచేయకూడదు, కానీ వాటికి విశ్రాంతి నీయవలెను (నిర్గమకాండము 23:10, 11).

ధర్మశాస్త్రమును ధిక్కారముతో ఉల్లఘించువారు ప్రజలలో నుండి కొట్టివేయబడవలెను (సంఖ్యాకాండము 15:30, 31). ఈ నిబంధన, ఆహారము, పానీయము, పండుగలు, నెల వంకలు, మరియు సబ్బాతుల గూర్చి ధర్మశాస్త్రము చెప్పిన విషయములన్నిటికిని వర్తించినది. ఏదిఏమైనా, ధర్మశాస్త్రము, క్రొత్త నిబంధన క్రింద నున్న వారికి వర్తించదు. ఈ హేతువునుబట్టి, క్రైస్తవులు తీర్పు తీర్చకూడదు (మత్తయి 7:1) లేదా ధర్మశాస్త్రములోని కట్టడలు అమలుపరచబడునట్లు బలవంతము చేయుట ద్వారా క్రీస్తునందలి స్వతంత్రముపై అక్రమంగా దాడిచేయుచు ఇతరులు వారికితీర్పు తీర్చకుండునట్లు అప్రమత్తముగా నుండవలెను.

క్రొత్త నిబంధనలోని క్రైస్తవుల సబ్బాతు దినమును పాటించవలెనని వారికి ఆజ్ఞాపింపబడలేదు. ఇది గమనింపదగ్గ ప్రాముఖ్యమైన విషయమై యున్నది, ఏలయనగా అన్యజనులైన క్రైస్తవులకు అనేక ఆదేశములు ఇవ్వబడినవి, అయితే వారు సబ్బాతు నాడు తీసికొనవలసిన విశ్రాంతి గూర్చి వీటిలో ఏ ఆదేశములోను ఎటువంటి సూచనయైనను పేర్కొబడలేదు. ఏడవ దినమున పనులు చేయకుండ అభ్యాసమునకు వారు సుపరిచితులు కారు, కాబట్టి వారు సబ్బాతు దినమును పాటించవలసినవారై యున్నట్లయితే వారికి సబ్బాతుదినాచారము గూర్చి ప్రత్యేకమైన ఆదేశములు జారీచేయవలసిన అవసరం ఏర్పడినది. మొదటి నిబంధన కొట్టివేయబడి దాని స్థానంలోక్రొత్త నిబంధన ఇవ్వబడినప్పుడు (హెబ్రీయులకు 8:13; 10:9), సబ్బాతు దినాచార సంబంధమైన ఆజ్ఞ కూడ కొట్టివేయబడినది.

సబ్బాతు దినమును విశ్రాంతి తీసికొనవలసిన ఒక ప్రత్యేక దినముగా కొలొస్సయులు అవసరం లేకుండినదని 16వ వచనము చూపించుచున్నది. అన్యజనులైన క్రైస్తవుల దృష్టిలో సబ్బాతు దినమునకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఏదియు లేదు. ప్రభువు దినము, అనగా ఆదివారము, క్రీస్తు మరణమును ఓడించి తిరిగి లేచిన దినమై యున్నది. గనుక ఆయన మరణమును జయించిన ఈ దినము క్రైస్తవులు మృత్యుంజయుడైనవానిని జ్ఞాపకము చేసికొనుటకు కూడుకొను యున్నది (అపొస్తలుల కార్యములు 20:7).

### "ఇవి రాబోవువాటి ఛాయయే" (2:17ఎ)

16వ వచనములో పౌలు పేర్కొనిన అభ్యాసములకును రక్షణకును లేక నీతికిని ఎటువంటి సంబంధము లేదు. ఆహారపానీయములకు సంబంధించిన ఆజ్ఞలను లేదా ప్రత్యేక దినములను పాటించుట వలన కొలొస్సయుల ఆధ్యాత్మిక జీవితములు ఎలా మెరుగుపర్చబడగలవు? ఇవి క్రీస్తునందలి, నిజమైన ఆహారమైయుండినవాని యందలి (యోహాను 6:48) జీవితమునకు

ఛాయలు మాత్రమే అయియుండినవి. ధర్మశాస్త్రముతో పోల్చుకున్నట్లయితే క్రొత్త నిబంధన అనేక అభ్యుదయములను సమకూర్చినది. యూదీయ ధర్మశాస్త్ర నియము చొప్పున సిద్ధము చేయబడిన ఆహారము కంటె ఆధ్యాత్మిక నిర్మలత్వము (2 కొరింథీయులకు 7:1) అధికంగా ముఖ్యమై యున్నది. యేసు సిలువ మీద చేసిన బలియాగము పాపములను కడిగివేయు సమర్థతను కలిగియున్నది (మత్తయి 26:28), అయితే ధర్మశాస్త్ర ప్రకారమైన బల్యర్పణలు ఈ పనిచేయలేవు (హెబ్రీయులకు 10:4). సబ్బాతు దినమునాటి విశ్రాంతి కంటె క్రైస్తవులకు వాగ్దానము చేయబడిన నిత్యవిశ్రాంతి (హెబ్రీయులకు 4:9; 1 పేతురు 1:3, 4) శ్రేష్ఠమైనదై యున్నది. ధర్మశాస్త్రము నిచ్చుటలో మోషే కంటె యేసు గొప్పవాడై, ధర్మశాస్త్రము సమకూర్చు యాజకులకు ఆయన అత్యున్నతమైనవాడై యున్నాడు (హెబ్రీయులకు 3:3; 7:28).

కంటికి కనిపించు ఒక వస్తువు యొక్క ఛాయను సూచించుటకు *skia* అను పదము వాడబడినది, అది అసలు వస్తువును పోలిన వాస్తవికతను పాక్షికంగా బయలుపర్చును. అది కేవలము ఏదో మరొక దాని చిత్తరువును లేక అనుకరణను సూచించును. ధర్మశాస్త్రములో ముందు ఛాయగా నుండిన సత్యములను యేసు, స్వతస్సిద్ధమైన విలువలోని లేదా సొంత శక్తి లేని వస్తువుల ద్వారా క్రొత్త నిబంధనలో (హెబ్రీయులకు 10:1–4) పరిచయము చేసాడు. ఉదా॥ జంతువుల బల్యర్పణలు క్రీస్తులో కనుగొనబడిన వాస్తవికతను ముందుగా చిత్రించినవి (హెబ్రీయులకు 8:5; 10:1–3).

ఏ విధంగానైతే ఒక ఛాయ వాస్తవమై యుండదు, కానీ ఒక చిత్తరువు మాత్రమే అయియుండునో, అలాగే ధర్మశాస్త్రములోని విషయాలు వాస్తవమునకు కేవలము ఒక ఛాయయై యుండినవి. ధర్మశాస్త్రమును (యోహాను 1:17), ఒక ఛాయను (హెబ్రీయులకు 10:1) మోషే తెచ్చినట్లే, యేసు మనకు సత్యమును, అనగా వాస్తవమును తెచ్చాడు. క్రొత్త నిబంధన వాస్తవికతలకు ధర్మశాస్త్రము ఒక ముందు ఛాయగా నుండినది, కానీ యేసు అటుతరువాత బయలుపర్చిన సంపూర్తి సత్యములను అది బయలుపర్చలేకపోయినది. ధర్మశాస్త్రమును ఆధారం చేసికొని క్రైస్తవుల ఆచరణల గూర్చి వారికి తీర్పు తీర్చువారు ఒకనికి వాని ఛాయ ఆధారంగా తీర్పు తీర్చువంటివారై యున్నారు. "వాస్తవికత మనముందున్నది కాబట్టి, ఛాయకు దీనికి తీర్పు తీర్చుటకు సంబంధించిన విషయములు సరిపడునంతటి అంశములై యుండజాలవు."[1]

**రాబోవు విషయములు** యిక అవి భవిష్యత్తు కావు. "రాబోవువాటి" ఛాయ, యేసు పరిచయము చేసి క్రొత్త నిబంధనలో ప్రవేశపెట్టిన దానికి ఒక ఛాయయై యుండినది (హెబ్రీయులకు 8:5).

### "కాని, నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది" (2:17బి)

స్వరూపము అని అనువదింపబడిన *sōma* అను పదమునకు, సాధారణంగా "శరీరము" అని అర్థము. ఇట్టి శరీరము ఒక వ్యక్తి (మత్తయి 5:29), జంతువులు (యాకోబు 3:3), మొక్కలు (1 కొరింథీయుకు 15:37), లేదా ఒక ప్రజాగుంపు – ఉదా॥ సంఘము అయియుండవచ్చును (రోమీయులకు 12:5; కొలొస్సయులకు 1:18). అయితే ఇది ఒక సమస్యను నివేదించుచున్నది. పౌలు *sōma tou Christou* ("క్రీస్తు యొక్క శరీరము") అను పదజాలమును ఉయోగించినప్పుడు, ఆయన (1) యేసు యొక్క భౌతిక కాయమును

(మత్తయి 26:12), (2) సంఘమును, లేక (3) వాస్తవికతను లేక ఒక ఛాయ చేత చిత్తరువుగా చూపించబడుచుండిన ఒక స్వరూపమును సూచించుచుండెనా? *Sōma* అను పదమును, కింగ్ జేమ్స్ వర్షన్, "శరీరరూపము" అని అనువదించిన ఒక్కసారి తప్ప (2 కొరింథీయులకు 10:10), ప్రతి సందర్భములోను, "శరీరము" లేక "దేహములు" అని అనువదించుచున్నది.[2]

పై మూడు ప్రస్తావనలలో ఏ ఒక్కటైనను సాధ్యము కావచ్చునను పరిస్థితి నెలకొని యుండగా, ధర్మశాస్త్రము క్రొత్త నిబంధనలోని వాస్తవికతలకు ఒక ఛాయయై యుండినదనునది సందర్భమును సందర్భోచితంగా ప్రతిబింబించునదై యుండును. 16వ వచనములో పేర్కొనబడిన ధర్మశాస్త్ర నియమ నిబంధనలు, "అన్నపానములు, పండుగలు, అమావాస్య, విశ్రాంతి దినము" యేసు భౌతిక కాయమునకు లేక సంఘమునకు ఛాయయైయున్నవని వివరించుట ఒకరికి కష్టమైనదిగా ఉండును. 16వ వచనములో పేర్కొనబడిన ఆచరణలు క్రొత్తనిబంధనలో బయలుపర్చబడిన అభ్యాసముల ఛాయయై యున్నవని మరి ఎక్కువ సులభముగా వివరింపనగును. భౌతిక అభ్యాసములుగా, అవి క్రొత్త నిబంధనలోని ఆధ్యాత్మిక వాస్తవికలను చిత్రీకరించినవి. ధర్మశాస్త్రము, తినదగు భౌతిక ఆహారపదార్థముల గూర్చి ఆంక్షలు విధించినది, అయితే క్రొత్త నిబంధన, క్రైస్తవుల విషయంలో ఆధ్యాత్మిక ఆహారపదార్థమునకు సంబంధించినదై యున్నది (1 పేతురు 2:2). జంతువులను బల్యర్పణలు, అనగా క్రీస్తు సిలువ మరణము యొక్క స్మారకోత్సవమునకు ముందు ఛాయయై యుండినది (1 కొరింథీయులకు 11:23-25). ధర్మశాస్త్రములో అసంఖ్యాకమైన ఇతర ఛాయలను మరియు క్రైస్తవ ఆచరణలో నున్న పోల్చదగిన సంబంధిత వాస్తవికతలను లేఖనములు సవిస్తరంగా వివరించుచున్నవి.

యేసు, సకల సత్యమునకు మూలాధారమైయున్న (ఎఫెసీయులకు 4:21) వాని ద్వారా బయలుపర్చబడిన సత్యమును చూచుటకు బదులుగా, అబద్ధ ఉపదేశకులు ఛాయను మాత్రమే చూచుట ద్వారా వారి దర్శనమును సంకుచితము చేసికొన్నారు. మనలను వాస్తవితకు సిద్ధపర్చుట ఛాయ యొక్క ఉద్దేశమై యుండినది (గలతీయులకు 3:24). ధర్మశాస్త్రము క్రింద నున్నవారు యింకను అంధకారములోనే నిలిచియుండిరి: వారి కన్నులు కప్పబడి యుండినవి (2 కొరింథీయులకు 3:14), గనుక వారు లోకమునకు వెలుగైయున్న వానిని (యోహాను 8:12), ధర్మశాస్త్రము చేత ముందు ఛాయగా ప్రదర్శింపబడిన వానిని చూడలేకపోయారు.

క్రైస్తవులు నెరవేర్పు మరియు వాస్తవికత యుగములో జీవించుచున్నారు, ఏదో ఒక ఛాయలో కాదు. క్రైస్తవ యుగములో ధర్మశాస్త్రము నేటికిని నిరర్థకమైన ఛాయగానే మిగిలిపోయింది. మసకగా నున్న ధర్మశాస్త్ర రూపురేఖల్లో జీవించగోరువారు ఇచ్చటి క్రైస్తవ జీవితంలోను పరలోకమందలి నిత్య జీవములోను గల మనోహరత్వమును కోల్పోతున్నారు.

## మానవ కల్పిత అభ్యాసములను ఆచరించకుండుట (2:18, 19)

**18అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛ కలిగి, 19తాను చూచినవాటిని గూర్చి గొప్పగా చెప్పుకొనుచు, తన శరీర సంబంధమైన మనస్సు వలన ఊరక ఉప్పొంగుచు,**

**శిరస్సును హత్తుకొనిన వాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి; ఆ శిరస్సు మూలముగా సర్వశరీరము కీళ్ల చేతను నరముల చేతను పోషింపబడి అతుకొనబడినదై, దేవుని వలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది.**

**"ఎవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి" (2:18ఎ)**

"చక్కని మాటల చేత వారిని మోసపర్చువారు" (2:4), "వారిని చెరపట్టుకొనిపోవువారు" (2:8), మరియు "వారికి తీర్పు తీర్చు" (2:16) వారి గూర్చి కొలొస్సయులు అప్రమత్తంగా నుండవలెనని పౌలు వారికి ఉపదేశించాడు. ఆ తరువాత, **ఎవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి** అని చెప్పాడు. ... ఈ ప్రకటన ఎడతెరపిలేకుండా కొనసాగుచుండు చర్య గూర్చి ఆజ్ఞయై యున్నది. అబద్ధ బోధల మూలమున యేసు వారి నిమిత్తము సమకూర్చిన దీవెనలు నిరంతరాయంగా అపహరింపబడకూడదని అపొస్తలుడు కొలొస్సీ సహోదరులకు ఆజ్ఞాపించుచుండెను.

యేసు ప్రవేశపెట్టిన వాస్తవముల నుండి కొలొస్సయులు తొలగిపోవునట్లు వారిని మభ్య పెట్టుట ద్వారా, అబద్ధ బోధకులు వారి బహుమానమును "అపహరించుదురు." "అపహరించుట" (*katabrabeuō*) అను పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే కనిపించుచున్నది. కాబట్టి, ఈ క్రియా పదము యొక్క సాధారణ వాడకము గూర్చిన ఒక అవగాహన ఆ కాలమునాటి ఇతర సాహిత్యములో కనుగొనవలెను. వ్యతిరేకార్థక భావములో, (గెలుపొందిన) ఒక వ్యక్తి బహుమానమును పొందుకుండునట్లు మధ్యవర్తి (అంపైర్) వానిని మినహాయింపవచ్చునను దృష్టికోణంలో, "(ఒక విషయమునకు) వ్యతిరేకముగా నిర్ణయించుకొనుట" అని దాని అర్థమై యుండినది. బహుశ పౌలు పరోక్షంగా గ్రీకు ఆటల పోటీలకు దీనిని పోల్చుచు ప్రస్తావించియుండవచ్చును. ఒక క్రీడా కారుడు అన్యాయస్థుడైన అంపైర్ చేత అయోగ్యుడని ఘోషింపబడునట్లు ఒక పందెములో గెలుపొందవచ్చును, లేక గెల్చుకొనుటకు బహుగా ప్రయాసపడినప్పటికిని పోటీ చేయుటకు చట్టరీత్యా అర్హుడుకాదని కనుగొనవచ్చును. ఏదిఏమైనా ఈ రెండు విషయములలోను, వాడు బహుమానమును పొందలేడు.

వారు అబద్ధ అణకవ చేత యేసును విడిచి తొలగిపోకూడదని ముందు జాగ్రత్తగా పౌలు కొలొస్సీ సహోదరులను హెచ్చరించాడు. వారు యేసుకు బదులుగా దూతలను ఆరాధించుటకు మొదలుపెట్టినట్లయితే, వారి బహుమానము వారి యొద్ద నుండి అపహరింపబడుతుంది. ఈ "బహుమానము"లో రక్షణ, పరలోకమందలి నిత్య జీవము, మరియు క్రీస్తునందలి ఆధ్యాత్మిక జీవితము చేరియుండినవి. "ఎవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి" అను అభివ్యక్తము, 16వ వచనము వంటిదే అయియున్నది. కొలొస్సయులు **ఇతరులెవరిచేతనైనను** యేసు నుండి ప్రక్కకు తొలగింపబడవలెనని గాని, యేసుగాక **ఇతరులెవరివైపునకైనను** ఆకర్షింపబడవలెననిగాని పౌలు కోరుచుండలేదు. వాస్తవికత, అనగా సత్యము, వారి యొద్ద అది వరకే అందుబాటులో ఉన్నది కాబట్టి, వారు అబద్ధ బోధకుల అనుచరులు కాకూడదు లేదా వాస్తవికత యొక్క నిరర్థకమైన ఛాయ చేత దారి తప్పింపబడకూడదు. ఇటువంటి పరిస్థితులకు వారు వశమైపోయినట్లయితే, వారు సత్యము స్థానములో మిథ్యను, స్వరూపము స్థానంలో ఛాయను ప్రత్యామ్నాయముగా పొందుపర్చుకొనుచున్న వారగుదురు. ఈ విధంగా

వాస్తవికత యను వారి బహుమానము వారి యొద్ద నుండి అపహరింపబడును.

అందరును స్వతంత్ర చిత్తము గలవారైయుండి దేవుని హస్తములో పాపులు కారని పౌలు జారీచేసిన ఆదేశము సూచించుచున్నది. లేదంటే, పౌలు ఇచ్చుచుండిన హెచ్చరిక విలువలేనిదగును. ఎవడును వారి బహుమానమును అపహరింపకుండునట్లు వారు అప్రమత్తముగా ఉండవలెనని హెచ్చరించుట ద్వారా, ఎంపిక చేసుకొనుటకు వారికి అవకాశముండినదని ఆయన వారికి తేటపర్చాడు. అబద్ధ బోధకులు వీరిని ప్రభావితము చేయనీయవచ్చును లేదా వీరే వారిని సత్యము దిశగా ప్రభావితము చేయవచ్చును.

కొలొస్సీ సహోదరులు యేసు బోధలు గాక ఇతరులెవరి బోధలనైనను ఆచరణలనైనను అనుసరింపకూడదని వారిని హెచ్చరించుటకు పౌలు చేత ఆరు వ్యతిరేకార్థక అభివ్యక్తములు ఉపయోగింపబడినవి. ఈ ఆరింటిలోని నాలుగు హెచ్చరికలు 2:18, 19లో ఇవ్వబడియున్నవి, మరియు అటుతరువాత ఆయన "వాడుకొనుట చేత నశించిపోవును" అనియు (2:22), "శరీరేచ్ఛానిగ్రహ విషయములో ఏమాత్రమును ఎన్నిక చేయదగినవి కావు" అనియు (2:23) ప్రస్తావించాడు.

నిర్మాణాత్మకమైన వాటిని చూచినట్లయితే, నానావిధ అభివ్యక్తములతో, వారు యేసును వెంబడించుచు ఆయన యెడల విశ్వాసనీయముగా స్థిరులై యుండవలెనని పౌలు కొలొస్సీ సహోదరులను ప్రోత్సాహించాడు:

- "ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములో నుండి విడుదల చేసాడు" (1:13).
- "ఆయన దేవుని స్వరూపియై యున్నాడు" (1:15ఎ).
- "ఆయన సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు" (1:15బి).
- "సర్వమును ఆయన ద్వారా సృజింపబడెను" (1:16).
- "ఆయన అన్నిటికంటే ముందు ఉన్నవాడు" (1:17ఎ).
- "ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు" (1:17బి).
- "శరీరమునకు ఆయనే శిరస్సు" (1:18ఎ).
- "ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను" (1:18బి).
- "ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగును" (1:18సి).
- "సర్వసంపూర్ణత ఆయనయందు నివసించుచున్నది" (1:19).
- "ఆయన సమాధానపరచెను" (1:20).
- "బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయన యందే గుప్తములై యున్నవి" (2:3).
- "దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత ఆయనయందు నివసించుచున్నది" (2:9).
- "ఆయన యందు మీరు సంపూర్ణులై యున్నారు" (2:10).
- "ఆయన యందు సున్నతి పొందితిరి" (2:11).
- "మన మీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దాని మీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేసెను" (2:14).

- “ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసాడు” (2:15).
- “మీరు క్రీస్తుతో కూడ మృతిపొందితిరి” (2:20).

**“అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛకలిగి” (2:18బి)**

దగాచేయుటకు సంభావ్యమైనవారు అతి వినయాసక్తులై దేవదూతారాధన యందు ఇచ్ఛకలిగి యుండుట ద్వారా కొలొస్సయులను యేసు నుండి దూరము చేయవచ్చును. “ఇచ్ఛకలిగియుండుట” అని అనువదింపబడిన పదము *thelō* యొక్క సాధారణ అర్థము, “ఉద్దేశించుట, ఆశించుట, కోరుకొనుటయై” యున్నది (చూడు మత్తయి 1:19; 8:2). ఈ సందర్భములో, గ్రీకు విభక్తి ప్రత్యయము *en* (“లో”)తో ఉపయోగింపబడినది, “... లో ఆహ్లాదము నొందుట”[3] అనియు లేక, “... లో ఆనందించుట” అనియు అర్థమిచ్చుచున్నదని మనము చక్కగా అర్థంచేసికొనవచ్చును. ఈ వంచకులు అబద్ధమును, అతివినయమును గల భక్తి కలిగియుండిరి; ఇతరుల దృష్టిలో తమ్మునుతాము తగ్గించుకొనుటలో ఆనందించారు.

కొలొస్సయులు కొన్ని అలవాట్లకు ఆకర్షితులు కాకూడదని నొక్కి వక్కాణించుటకు పౌలు ఈ క్రింది పదజాలములలో నాలుగు గ్రీకు అసమాపక క్రియా పదములను ఉపయోగించాడు: (1) “అతి వినయాసక్తులై దేవదూతారాధనయందు *ఇచ్ఛకలిగి*” (వచనము 18బి); (2) “తాను చూచినవాటినిగూర్చి *గొప్పగా చెప్పుకొనుచు*” (వచనము 18సి); (3) “తన శరీర సంబంధమైన మనస్సు వలన ఊరక *ఉప్పొంగుచు*” (వచనము 18డి); (4) “శిరస్సును *హత్తుకొనక*” (వచనము 19ఎ).

ఇచ్చట మరియు 23వ వచనములోను “తనను తాను తగ్గించుకొనుట” అని అనువదింపబడినది పదము *tapeinophrosunē*, సాధారణంగా “వినయము” అని అనువదింపబడిన (అపొస్తలుల కార్యములు 20:19; ఎఫెసీయులకు 4:2; ఫిలిప్పీయులకు 2:3). దేవుని యెదుట వినయమనస్కులమై యుండవలసిన ప్రాముఖ్యతను ఇతర క్రొత్త నిబంధన రచయితలు బోధించారు (యాకోబు 4:10; 1 పేతురు 5:5, 6). ఏదిఏమైనా, ఈ సందర్భములో, ఈ పదము “దేవదూతల ఆరాధన”తో జోడింపబడి, “వినయము”ను వ్యతిరేకార్థముగా వినియోగించుచున్నది. పౌలు కృత్రిమ వినయము గూర్చి మాటలాడుచుండెను, అది వేషధారణయే (“అబద్ధ వినయము”; NIV). ఇతరులు చూడవలెనని అవసరములో నున్నవాటికి ఆర్థిక సహాయమును అందజేయుచుండిన వారు, ప్రార్థించుచుండినవారు, ఉపవాసముండినవారికి వ్యతిరేకముగా ఆయన మాట్లాడుచుండినప్పుడు యేసు ఇదే సమస్యను ప్రస్తావించియుండవచ్చును (మత్తయి 6:1–7, 16–18; 23:25–28 చూడుము). కపటముతో కనుపర్చబడు నీతి లేక వినయము ఏమాత్రమును నీతి లేదా వినయము కానేకాదు.

దాదాపుగా మతపరమైన ప్రతి గుంపులో వారి భక్తి విషయంలో, వారు ప్రదర్శించు అబద్ధ వినయము గూర్చి అతిశయించువారు కొందరుంటారు. అసాధారణమైన మతసంబంధమైన అనుభవములు లేక ఆధ్యాత్మిక వరముల ద్వారా వారు పరిశుద్ధత విషయంలో ఒక ఔన్నత్యమైన స్థాయిని కనుగొన్నారని వారు అనుకొనవచ్చును. వారు గర్వముతో ఉప్పొంగిపోయి, ఇటువంటి అనుభవముల ద్వారా వారు ప్రత్యేక ఆధ్యాత్మిక పరిజ్ఞానములను పొందియున్నారని అనుకొందురు. ఈ ముఖతలము గుండా చూడలేనివారు అబద్ధ వినయమును ప్రదర్శిస్తూ

దాని ఆవేశంలో యేసు నుండి దూరంగా కొట్టుకొనిపోవుదురు.

వారి ముఖ కవళికలను వికారముచేసికొనువారు, ఆడంబరపూర్వకమైన అంగ భంగిమలు ప్రదర్శించువారు, వారి అసలు కంఠ స్వరమును మార్చివేయువారు, లేక బాహ్య ప్రదర్శన నిమిత్తము అసాధారణమైన ఇతర శారీరక అభినయములును ఉపయోగించువారు, దేవునిని కాదు కానీ మనుష్యులనే సంతోషపెట్టుటకు వెదకుచున్నారని స్పష్టముగా అర్థమగును. ఇటువంటి బూటకం వారి భక్తి కేవలము ఒక గర్విష్టియైన ప్రదర్శనయై యున్నది, వారు ఎంత భక్తిపరులై యున్నారో లేక వారు ఎంత జోక్యము కలుగుజేసుకొనుచున్నారో ఇతరులకు చూపించవలెనని ఆశించు ఒక నటనయై యున్నది.

"దేవదూతారాధన"కు వ్యతిరేకముగా కూడ పౌలు హెచ్చరించాడు. ఆరాధనా విధానము మాత్రమే తప్పైనదై యుండదు కానీ, ఆరాధింపబడు వస్తువు/వ్యక్తికూడ తప్పైనదగును. దేవుని గాక ఇతరమైన దేవునైనను/ఎవరైనను ఆరాధించుట ద్వారా క్రైస్తవులు వారి బహుమానమును కోల్పోవుదురు. పద్మాసు ద్వీపములో నున్నప్పుడు, యేసు క్రీస్తు ప్రత్యక్షతను ఆయనకు బయలుపర్చుచుండిన దూతను యోహాను ఆరాధించుటకు ఆరంభించాడు. దూత ఆయన ఆరాధనను తృణీకరించి, ఆయన దేవుని మాత్రమే ఆరాధించాలని చెప్పాడు (ప్రకటన 19:10; 22:8, 9). ఆరాధింపబడుటకు అర్హుడైనవాడు దేవుడొక్కడే (ద్వితీయోపదేశకాండము 6:13; మత్తయి 4:10).

ఆయనే ఆరాధింపబడునట్లు యేసు అనుమతించాడు[4] – ఇది సముచితమైన సంగతే, ఏలయనగా ఆయన దేవుడై యున్నాడు (మత్తయి 1:23; యోహాను 1:1). మరియ, మాన్యత చూపింపబడుచు ఆరాధింపబడునంతటి ఉన్నత స్థానంలో ఉంచబడుటకు యోగ్యురాలని యేసు ఎంచలేదు. ఒక సందర్భములో, మరియ గర్భము యేసును దాల్చినందునను, ఆమె స్తనములు యేసుకు పాలిచ్చినందుకును అవి ధన్యములైనవని చెప్పుట ద్వారా జనసమూహములోని ఒక స్త్రీ మరియను గౌరవించుటకు ప్రయత్నించినది. అందుకు యేసు, "అవును గాని దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులని" బదులు పలికాడు (లూకా 11:27, 28; మత్తయి 12:48–50 చూడుము).

కొలొస్సయులకు 2:18లో పౌలు దేవదూతలు అభ్యసించుచుండిన ఆరాధనా విధానమును ప్రస్తావించుచుండెనని కొందరు సలహా ఇచ్చారు. అలాగైతే, అబద్ధ బోధకులు వారి ఆరాధనా పద్ధతి దూతల ఆరాధనా పద్ధతి ప్రకారమైనదై యుండునట్లు చూచుకొనుచుండిరని దీని అర్థమై యుండును. అయితే దేవదూతలు ఎలా ఆరాధించారో ఎరికిని ఎరుకలేదనునది ఈ వివరణ వలన తలెత్తుచున్న సమస్యయై యున్నది. ఇంతేగాక, ప్రజలు వారి ఆరాధనల్లో దేవదూతలను అనుకరించుటకు ప్రయత్నించుచుండిరను అభిప్రాయమును సమర్థించు సమాచారమేదియును అందుబాటులో లేదు.

లైకస్ లోయ ప్రాంతములో దేవదూతల ఆరాధన అభ్యసింపబడినప్పటికిని, కొలొస్సయులు దేవదూతలను ఆరాధించియండకపోవచ్చును. సంఘము దేవునికి ప్రార్థన చేయునప్పుడు, మొదట దేవదూతలను ఆమంత్రణముచేయుటకు నాందీశ్లోకములను పలుకుట అభ్యసింపలేదని, ఐరినెయ్యస్, ఆసియా మైనరు ప్రాంతములో విస్తృతంగా ప్రయాణంచేసినవాడు, క్రీ.శ. 182 మరియు 188 మధ్యకాలంలో రచించాడు.[5] అటుతరువాత, దేవదూతలను ఆమంత్రణముచేయు హక్కు సంఘమునకు లేదని లవొదికయ సంఘ పరిషత్తు

(సినడ్), సంఘచట్టము XXXV (క్రీ.శ. 363) తెలియజెప్పినది.[6] ఆసియా మైనరులో లభించిన శిలాశాసనముల ప్రకారము, క్రీ.శ. 739లో, మతయుద్ధములు జరుగుచుండగా సరసెనులపై సాధింపబడిన విజయము మిఖాయేలునకు అంకితము చేయబడినప్పుడు కూడ, ఆ ప్రాంతములో మిఖాయేలు దూతారాధన విస్తృతముగా నుండినది. గనుక వారు దూతలను ఆరాధించుటకు ఆరంభించకుండునట్లు కొలొస్సయులను హెచ్చరించుటకే పౌలు వ్రాయుచుండెననునది ఎక్కువగా చెప్పుకొనబడుచున్న తుది అభిప్రాయమై యున్నది.

ఈ సందర్భములో "ఆరాధన" (*thrēskeia)* అనగా, "లోకోత్తరమైన జీవుల యెడల, (ముఖ్యముగా) అది విభిన్న పూజా కర్మాచరణలలో అభివ్యక్తము చేయబడునట్లు, భక్తిని అభివ్యక్తము చేయుట" యని అర్థము.[7] ఇదే పదము పౌలు రచనలకు సమకాలీనములో నుండిన సాహిత్యములో సహితము కనబడును. క్రొత్త నిబంధనలో ఈ పదము కనిపించు ఇతరమైన మరొక్కటే చోట, ఆరాధనలో అభ్యసింపబడుచుండిన యూదీయ సాంప్రదాయములు ప్రస్తావింపబడిన సందర్భములోను (అపొస్తలుల కార్యములు 26:5), దేవునికి చేయబడు సేవల విషయములో (యాకోబు 1:26, 27) అది "మతము"/"భక్తి" అని అనువదింపబడినది. విభిన్న పూజా కృతులు పాటింపబడునప్పటి కర్మకాండలకు సంబంధించిన అభ్యాసములని కూడ దీని అర్థమై యున్నది. వారు అన్యమతారాధనా సంస్కారవిధులలో నిమగ్నమై యుండుట ద్వారా దేవదూతలకు ప్రత్యేకమైన మర్యాద ఇవ్వవలసిన అవసరంలేదని పౌలు కొలొస్సయులను హెచ్చరించాడు. ఇతరులు ఇటువంటి విధానములను అభ్యసింపవచ్చును; కానీ, "అందరూ చేస్తున్నారు, గనుక నేను కూడ చేస్తాను" అన్నట్లుగా గుంపులో కలిసిపోవుటకు బదులుగా, కొలొస్సయులు యేసు యెడల యథార్థవంతులుగా నిలిచియుండవలెను.

క్రైస్తవులు సరియైన వానిని, దేవుని, ఆరాధించుట మాత్రమే కాదు, కానీ వారు యేసు ద్వారా బయలుపర్చబడిన సత్యము చొప్పుననే ఆరాధించవలెను (యోహాను 1:17; 4:23, 24; 8:31, 32). పౌలు ఖండించిన దేవదూతారాధనలో ఈ నియమములేమియును లేవు.

### "తాను చూచినవాటి గూర్చి గొప్పగా చెప్పుకొనుచు" (2:18సి)

అతడు చూచిన దర్శనముల గూర్చి గొప్పగా చెప్పుకొను బోధకులెవరైనను ఈ తరువాత హెచ్చరిక వారి గూర్చి చెప్పుచున్నదై యున్నది. ఈ మాటలన్నిటి ఖచ్చితమైన అర్థము అనిశ్చితము. అది "వాడు చూడని విషయములలోనికి చొరవబడుచున్నాడు" (KJV; చూడుము NKJV;[8] "వాడు చూచిన విషయములపైనే దృష్టినినిలుపుట" (ASV); "వాని దర్శనముల గూర్చి గొప్పగా చెప్పుకొనుట" (RSV); "దర్శనములపైనే దృష్టించుట" (NRSV); "వాడు చూచిన వాటిని గూర్చి సవివరంగా తెలిసికొనుట" (NIV; చూడుము TNIV); "వాని సొంత దర్శనము లోనికి చూచుటకు ప్రయత్నించు" (NEB); మరియు "లోనికి చూచుట ... ఏదో ఒక కాల్పనిక లోకములోనికి చొచ్చుకొనిపోవుట" (REB) అని అనువదింపబడినది. అయితే అనేక మంది అనువాదకులు "ఒకడు చూచిన దర్శనములపై దృష్టినిలుపుట" అను అనువాదమునకు ఎక్కువ సానుకూలంగా ఉన్నారు.

"గొప్పగా చెప్పుకొనుట" అని అనువదింపబడిన మాట (*embateuō*) క్రొత్త నిబంధనలో ఇచ్చట కనిపించుచు, "లోనికి ప్రవేశించు" అని అర్థమిచ్చుచున్నది. ఈ పదమును బౌయెర్ ఇలా వ్యాఖ్యానించుచున్నాడు: "... దగ్గరగా పరిశోధించు, దగ్గరగా నుండి పరిశోధించుటకు

ఒక అంశము *లోనికి ప్రవేశించు, వివరములలోనికి వెళ్లు* ... , గనుక కొలొస్సయులకు 2:18, 19లో (బహుశా) *ఒకడు దర్శనములో చూచిన కథ గూర్చి సుదీర్ఘముగా పరిశీలించుట* ... అని చెప్పబడుచు, పరలోక సంబంధమైన వార్తాహరుల గూర్చి చెప్పుకొనబడుచున్న విషయము ఇట్లు సమర్థింపబడుచున్నది."[9]

విల్యమ్ ఎమ్. రామ్సే, క్లారోస్ అపొల్లో దేవాలయము మీద రెండవ శతాబ్దము నాటి ఒక శిలాశాసనమును కనుగొన్నాడు.[10] దానిపై *embateuō* అను గ్రీకు పదము కనిపించినది, మర్మమైయుండిన అన్యమతారాధికుల మతపరమైన ఒక అనుభవములోనికి ప్రవేశించుటను సూచించుటకు ఈ పదము వాడబడినది. కొలొస్సయులకు 2:18సిలోని అర్థము ఇదే అయియున్నట్లయితే, సలహాదారులుగా పనిచేయు ఆధునిక మాధ్యమములకు, మృతులైనవారితో మాటలాడుచున్నామని స్వాధికారంతో చెప్పుకొనువారికి, లేక భవిష్యత్తులో సంభవింపనైయున్న సంఘటనల గూర్చిన పరిజ్ఞానము మాకున్నదని చెప్పుకొనినవారికి వ్యతిరేకముగా పౌలు హెచ్చరించుచుండెను.

ఇకపోతే, "ఈ దర్శనములు ఎలా పొందుకొనబడినవి?" మరియు "ఈ దర్శనములను ఎవరు పొందుకొన్నారు?" మొ॥ ప్రశ్నలు మిగిలియున్నవి. పౌలు బహుశా "చూచిన (దర్శనములు) వాటిని" అని దీనికి ముందున్న "దేవతారాధన" అను పదజాలము సందర్భములో పేర్కొని ఉండవచ్చును. అలాగైతే, మేము దేవదూతల వంటి పరలోక సంబంధమైన జీవుల నుండి మా దర్శనములు పొందుకొనుచున్నామని స్వాధికారస్వరంతో మోసపుచ్చుచుండినవారు చెప్పుకొనుచుండిన దర్శనములలో వారి ఆత్మ విశ్వాసమును ఉంచకూడదని ఆయన కొలొస్సయులను హెచ్చరించుచుండెను. వారు పొందుకొనుచుండిన దర్శనముల ఆధారంగా వారే ఆధ్యాత్మికముగా అత్యున్నతమైనవారని మోసపుచ్చుచుండిన వారు తమ్మును తాము ఎంచుకొనుచుండిరి, కానీ వారు ఇట్టి అనుభూతులను అబద్ధమైన వినయముతో కప్పిపుచ్చారు. ఇలా ప్రవర్తించినప్పుడే, వారు అతిభక్తిపరులై యున్నారని ప్రజలు ఎంచుదురనియు, అట్టి ప్రజల నుండి వారికి ఇటువంటి వినయము ప్రశంసల ప్రయోజనమును సమకూర్చుననియు వారు నమ్మారు.

వారు ఇతరుల దృష్టిలో హెచ్చరింపబడుట మాత్రమేకాదు, కానీ వారి ఉపదేశములు న్యాయసమ్మతమైనవేనని కూడ ప్రజలను నమ్మజేయు ప్రయత్నములో ఇటువంటి దర్శనములను వారుపయోగించుకొన్నారు. వారి ఉపదేశములు దైవికముగా అనుగ్రహింపబడినవను అభిప్రాయమును ఇతరుల మనస్సుల్లో ముద్రించుట ద్వారా, వారు అత్యున్నతమును సాధికారమునైన తెలివి కలిగియుండిరని స్వాధికార స్వరంతో చెప్పుకొనుచుండిరి. వారు గర్వముతో ఉప్పొంగిపోయి యుండిరి ఏలయనగా పరలోక సంబంధమైన మర్మముల గూర్చి ఇతరులకు లేని పరిజ్ఞానమును వారు స్వయంగా పొందుకొనుచుండిన దర్శనములు వారికిచ్చాయని వారనుకొన్నారు.

అసత్య దర్శనములు క్రొత్త విషయమేమియూ కాదు. అబద్ధ ప్రవక్తల గూర్చి దేవుని నుండి ఆయన పొందుకొనిన ఈ ప్రకటనను యిర్మీయా గ్రంథస్థంచేసి యున్నాడు: " 'కలకంటిని, కలకంటిని' అని చెప్పుచు, నా నామమున అబద్ధములు ప్రకటించు ప్రవక్తలు పలికిన మాట నేను వినియున్నాను" (యిర్మీయా 23:25). వాస్తవమునకు, వారు ఏమియు చూడలేకపోయినప్పటికిని, వారు ఏదో ఒక దానిని చూసారని అధికార స్వరంతో

చెప్పుకొనుచుండిరి.

పౌలు చూచిన పరలోక సంబంధమైన దర్శనము వాటికి భిన్నమైనదై యుండినది. ఆయన మూడవ ఆకాశమునకు కొనిపోబడెను గనుక, "చెప్పవలసినవికాని మాటలు" ఆయన విన్నాడు, ఆయన వాటిని ఇతరులతో పంచుకొనలేకపోయాడు. ఆయన అనేక ప్రత్యక్షతలు పొందుకొన్నాడు గనుక, అట్టి అనుభవముల గూర్చి ఆయన అధికంగా అతిశయించకుండునట్లు, సాతాను యొక్క దూతగా, పౌలు శరీరములో ఒక ముల్లు ఉంచబడినది (2 కొరింథీయులకు 12:1-7). దేవుడు అతని ద్వారా తన గొప్ప కార్యములను చేయుటకు అతనిని వాడుకొనుచున్నాడు గనుక, అందును బట్టి దేవుని యొక్క వార్తాహరుని హృదయము ఉప్పొంగిపోవుటకు బదులుగా, వినయముతో నిండియుండవలెను.

సమాధానం చెప్పటానికి ఒక ప్రశ్న అంత సులభమైనది కాదు: ఈ అబద్ధ బోధకులు వాస్తవంగా దేనినైనా చూసారా, లేక ఏదో ఒక దానిని చూచుచుండిరని భ్రమచెందారా, లేక ఏదీ చూడకుండానే దర్శనములు చూసారని అబద్ధములు చెప్పుచుండిరా? వారు దర్శనములు చూచియుండినట్లయితే, వారు చూచిన దానికి సంబంధించిన వారి నివేదిక వాస్తవమైనదై యుండును. కానీ వారు పొందుకొన్నది దేవుడు వారికి బయలుపర్చాడను సత్యమును వారి అన్వయము ప్రదర్శించుట లేదు. ఈ దర్శనములు "వారి హృదయ కాపట్యమునుబట్టి" పొందుకొనినవని పలుకుచు, వారి స్వప్నముల విషయము చెప్పిన అబద్ధ ప్రవక్తల గూర్చి యిర్మీయా రచించాడు (యిర్మీయా 23:25, 26).

ఇవన్నీ కూడ 'మీరు చూచుచున్నదంతా వాస్తవము' అను బలవంతపు గోచరింపు కలిగించిన వట్టి భ్రమలే, అబద్ధపు అవగాహనలే అయియుండినట్లయితే, వారిని చూచిన ప్రజలకు ఇవన్నీ నిజమేనని తోచును. ఏదిఏమైనా, అవి దేవుడు బయలుపర్చిన దర్శనములు కానందువలన వారు చూచిన దర్శనములలో దేవుని సత్యమేదియు ఉండదు. వారు ఈ దర్శనములు పొందుకొన్నారని అబద్ధములు చెప్పుచుండినట్లయితే, వారు తమ్మును తాము హెచ్చించుకొనుచు, తద్వారా అనేకులు వారిని వెంబడించునట్లు ప్రజలను ఆకర్షితులను చేయవలెనని, అవి నిజముగా దేవుడు తెలియజెప్పిన సందేశములని వారు వర్ణించుచుండినట్లు స్పష్టమగుచున్నది. అవి వాస్తవమైనవో కాదో అను విషయం ఎలా వున్నా, పొందుకొనబడినవి అని చెప్పుకొనబడుచుండిన దర్శనములు మాత్రం దైవికముగా అనుగ్రహింపబడినవి కావు. ఈ ఉపదేశములకు మూలాధారము దేవుడు కాదు, గనుక కొలొస్సయులు వారి చేత ప్రక్క దారి పట్టింపబడకూడదు.

తరువాయి శతాబ్దములలో పొందుకొన్నాము అను అనుకొనబడుచుండిన దర్శనముల ఆధారంగా కొందరు క్రొత్త మతములను నెలకొల్పారు: మహమ్మద్; మార్మోను సంస్థ వ్యవస్థాపకుడైన జోసెఫ్ స్మిత్; సెవెంత్ డే అడ్వెంటిస్ట్ సంస్థ వ్యవస్థాపకులు, ఎల్లెన్ జి. వైట్; ఇంకా ఇతరులనేకులు. వారు పొందుకొన్న కొన్ని దర్శనముల ద్వారా దేవుడు, యేసు లేదా దేవదూతలు వారితో మాటలాడారను సందర్భములు నివేదింపబడుచున్నవి. ఈ రోజుల్లో యేసు నిజముగా తనను తాను ప్రత్యక్షపరచుకొనుట జరగడములేదు, ఏలయనగా యేసు అతనికి "అందరికి కడపట"[11] కనబడినాడని పౌలు కొరింథీయులకు అభయం ఇచ్చాడు (1 కొరింథీయులకు 15:8). యేసు అంత్య దినమున తిరిగి వచ్చు పర్యంతము ఆయన ప్రత్యక్షత యిక మీదట జరుగదు.

అదృష్టజాతకం చెప్పెడివారు మరియు అంతర్నిహితముగా నుండి మానవుని అవగాహనకు అందరి మార్మికులు దర్శనములు పొందుకొనుచున్నారని చెప్పుకొనుచుందురు. గనుక క్రైస్తవులు సకల బోధలను క్రొత్త నిబంధనలో వ్రాయబడియున్న బోధలతో సరిపోల్చుకొనుచు పరీక్షించి తెలిసికొనవలసిన అవసరం ఎంతైనా ఉన్నది (1 యోహాను 4:1, 6 చూడుము). ఇట్లు చేయుట ద్వారా, దర్శనములు మరియు "ప్రత్యక్షతలు" అని పిలువబడు వాటినుండి మనలను మనము కాపాడుకొనగలము. మరియు ఒక ఉపదేశకుడు సత్యమును ఉపదేశించుచున్నాడో అబద్ధమును చెప్పుచున్నాడో తెలిసికొనగలము.

**"తన శరీర సంబంధమైన మనస్సు వలన ఊరక ఉప్పొంగుచు ..."**
**(కొలొస్సయులకు 2:18డి)**

వారు వినయ మనస్కులని కొందరు అబద్ధ బోధకులు నటించారు, ఇతరులు ఉప్పొంగిపోయారు (*phusioō*), డంబముతో నింపబడ్డారు. (వర్తమానకాలిక) శత్రర్థకములో నున్న గ్రీకు క్రియాపదము, కొనసాగుచునే యున్న పరిస్థితిని, గర్వముతో కూడిన అనుభూతికి అలవాటుపడిన పరిస్థితిని తెలియజేయుచున్నది. గర్వముతో ఇంతగా ఉప్పొంగిపోవువారు తమ్మును గూర్చి తాము ఇంత గొప్ప అభిప్రాయము కలిగియుండుటకు ఎటువంటి ఆస్కారమైనను లేదు. మరొక చోట, కొరింథీయులకు మాత్రమే వ్రాస్తూ పౌలు "ఉబ్బిపోయిన," లేక "పొగరుపట్టిన" అను పదములను వాడుచున్నాడు. (1 కొరింథీయులకు 4:6, 18, 19; 5:2; 8:1; 13:4 చూడుము.) "జ్ఞానము ఉప్పొంగజేయును [*phusioi*, గర్వముతో ఉప్పొంగును] గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును" అని ఆయన వారికి తెలియజెప్పాడు (1 కొరింథీయులకు 8:1బి).

మేము దర్శనములు చూసాము అని అధికారస్వరంతో చెప్పుకొనినవారు అనవసరమైనదని మరియు అనధికారమైన మర్యాద మరియు ప్రతిష్ఠ పొందుకొనుచుండిరి, గనుక వారి బోధలు యేసు బోధలను మించినవని అంగీకరింపబడుటకు కారణమైనవి. పౌలు వారిని హెచ్చరించవలసి వచ్చినది ఏలయనగా ఇలాగే కొనసాగినట్లయితే కొంత కాలానికి యేసు ప్రక్కకు నెట్టివేయబడును మరియు ప్రజలందరు అబద్ధ బోధకులను అనుసరించుదురను విషయమై ఆయన ఆందోళన చెందుచుండెను. కొలొస్సయులను మరింత జ్ఞానవంతులనుగా చేయుటకు బదులుగా, ఈ దర్శనములు వారిని క్షీణింపజేయును. అబద్ధ బోధకులు వారిని జ్ఞానము మరియు తెలివికి అసలైన మూలాధారము నుండి (2:3) నిష్ప్రయోజనకరమైన మానవ కల్పిత ఆలోచనల దిశగా ప్రక్క దారి పట్టించుదురు. ఇలా జరిగినట్లయితే వారు నష్టపోవుదురు ఏలయనగా యథార్థమైన ఆధ్యాత్మిక ఎదుగుదల యేసు వలన మాత్రమే కలుగును, మానవ మనస్సులు కల్పించిన మరి యే విధములైనను అబ్బదు (యిర్మీయా 10:23).

ఈ వచనములోని వైషమ్యము స్పష్టముగా నున్నది. అబద్ధ బోధకులు లోలోపల గర్వముతో ఉప్పొంగిపోవుచునే, వెలుపలకు మాత్రం తమ్మునుతాము తక్కువ చేసుకొనుచున్నవారిగా అగుపించు బాహ్య వేషభాషలు ప్రదర్శించుచుండిరి, ఇటువంటి వారికి వ్యతిరేకముగా పౌలు కొలొస్సయులను హెచ్చరించుచుండెను. ఉప్పొంగిపోయి యుండిన వారి మనస్సులలో ఇటువంటి అతిశయమునకు ఎటువంటి కారణమైనను లేకుండినది ఏలయనగా వారు అబద్ధ

దర్శనముల మీద ఆధారపడుచుండిరి. ఇవి వారికి పునాదిలేని ఆత్మ గౌరవమును ఇచ్చుచు, వారు ఏ విధముగానైనను సమర్థింపబడరానిరీతిలో గర్వించుటకు హేతువగుచుండినవి.

మరొక ప్రక్క, క్రైస్తవులు, యేసు ద్వారా వారు పొందుకొనిన దానిలో నిస్సందేహంగా (ఆత్మ) విశ్వాసం కలిగియుండవచ్చును. పౌలు ఇలా వ్రాయుచున్నాడు,

> మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానము ననుసరింపక దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోను నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు, మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే (2 కొరింథీయులకు 1:12).

క్రైస్తవులు యేసు మరియు ఆయనను అనుసరించువారికి ఆయన సాధ్యము చేసిన జీవితము గూర్చి అతిశయపడవలెనే కానీ, సిగ్గుపడకూడదు. ఇటువంటి అతిశయము సమర్థనీయమైనది ఏలయనగా అది ఒకని సొంత సాధింపులలోను సమర్థతలలోను కాదు, కానీ యేసు చేసిన కార్యము మరియు దేవుని కృప వలన కలుగుచున్నది. వారు "తన్నుతాను ఎంచుకొన తగినదాని కంటె ఎక్కువగా ఎంచుకొనకూడదు" అని యేసును వెంబడించువారు హెచ్చరింపబడి యున్నారు (రోమీయులకు 12:3బి).

ఆధ్యాత్మికమైన మనస్సున్న క్రైస్తవులు నిరాధారమైన అతిశయమునకు దూరముగా ఉండవలెను, ఏలయనగా ఇది శరీరానుసారుల లక్షణమై యున్నది. శరీరమే, చెడ్డదేమీ కాదు అని ఎడుఅర్డ్ ష్వీజర్ చేసిన వ్యాఖ్యానము సరైనదే.[12] మానవ శరీరమే అది మంచిదీ కాదు, చెడ్డదీ కాదు. దేవుని ప్రత్యక్షత మీద కాకుండా, మానవ జ్ఞానము మీద మాత్రమే ఆత్మవిశ్వాసంతో ఆధారపడుచుండిన కొలొస్సయులు ఎదుర్కొనుచుండిన సమస్యను పౌలు సంబోధించుచుండెను (1 కొరింథీయులకు 1:20, 21). దేవుని మనస్సును గూర్చిన పరిజ్ఞానము సంపాదించుకొనుటకు మానవ జ్ఞానము ఎంత నిరర్థకమైనదో, పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికలో, సూచించాడు (1 కొరింథీయులకు 2:10-16).

శరీరానుసారమైన మనస్సునకు (*ho nous tēs sarkos autou*, అక్షరాలా, "వాని శారీరక మనస్సు") అనునది NASB , KJV, మరియు NKJVలో చేయబడిన వ్యాఖ్యానమై యున్నది. ఈ పదజాలము "సౌందర్య పిపాసకు విందుచేయు మనస్సు" (RSV), "మానవ ఆలోచనా ధోరణి" (NRSV), "ఐహిక మనస్సులు" (NEB), మరియు "ఆధ్యాత్మికముకాని మనస్సు" (NIV; TNIV చూడుము) అని కూడా అనువదింపబడినది.

దైవికమైన బయల్పాటుకు వైషమ్యాముగా నుండిన ఐహిక మనస్సుల చేత రూపొందింపబడిన మతముల గూర్చి పౌలు భావించుచుండెను. దేవుని వాక్యము మీద గాక, మానవ హేతువాదము మరియు మానవ మేధావిపైగల విశ్వసనీయతనుబట్టి లౌకికి దృక్పథము నిర్ధారింపబడినవాని గూర్చి ఆయన ఆలోచించుచుండెను. కొందరు దేవుని వాక్యములో, అనగా పరిశుద్ధ సత్యవేదములో బయలుపర్చబడిన పరిజ్ఞానముల మీద గాక, వారి సొంత అభిప్రాయముల మీద ఆధారపడుటకు మేధావి సంబంధమైన అతిశయము కారణమై యున్నది.

**"శిరస్సును హత్తుకొనక ..." (2:19ఎ)**

శరీరానుసారమైన మనస్సుగలవారితో నున్న సమస్యను పౌలు నిర్దిష్టముగా

తెలియజెప్పాడు: వారు **శిరస్సునే స్థిరముగా హత్తుకొనకుండా**, వారి దృష్టిని నానావిధమైన అబద్ధ బోధలపై కేంద్రీకరించియున్నారు. యేసు, ప్రభువై యుండి, ఆయన పరలోకమును భూమిని పరిపాలించుచున్నాడు (మత్తయి 28:18; ఎఫెసీయులకు 1:20–23). ఇది వాస్తవమే అయినప్పటికిని, ఏ సంఘమునకైతే ఆయన శిరస్సై యుండునో ఆ సంఘము మాత్రమే ఆయనను శిరస్సుగా సన్మానించుచు ఆయనకు లోబడియుండును (ఎఫెసీయులకు 5:24). మానవ శిరస్సు, మానవ శరీరముతో సంబంధము కలిగియున్న విధముగానే యేసు, శిరస్సైయున్నవాడు, శరీరముతో, అనగా సంఘముతో సంబంధము కలిగియున్నాడు. శరీరమంతటిని నియంత్రించు కేంద్రము, శిరస్సే. శరీరము గూర్చి అది కలిగియున్న ఆందోళన మూలమున, శిరస్సు శరీరము గూర్చి చింతించుచుండును, దాని కార్యకలాపములకు నిర్దేశనముల నిచ్చుచుండును, మరియు దాని అవసరములను సమకూర్చుచుండును.

వారు "శిరస్సును స్థిరముగా హత్తుకొనలేదు" అని చెప్పిన సందర్భములో పౌలు సంఘమునకు వెలుపలి వారి గూర్చి ప్రస్తావించుచుండెనా, లేక క్రైస్తవుల గూర్చియా? ఈ వ్యాఖ్యానము సంఘమునకు వెలుపలువారి గూర్చినది కాదని కనబడుచున్నది; ఏలయనగా వారు ఎన్నడును శిరస్సుతో సంబంధము కలిగియుండలేదు, సరికదా. శిరస్సుతో సంబంధమే లేనప్పుడు, సంబంధమును తెంచు అను ప్రస్తావనే తలెత్తదుకదా? పౌలు క్రైస్తవులను గూర్చి మాటలాడుచున్నట్లయితే, ఇదివరకు శిరస్సుతో సంబంధము కలిగియుండినవారు ఇప్పుడు అట్టి సంబంధము లేనివారై యున్నారని ఆయన భావించుచండెను. రెండవది, దీని అర్థమై యుండును. వ్యతిరేకార్థము నిచ్చుచున్న "హత్తుకొని" అను పదముతో కూడనన్న వర్తమానకాలిక శత్రర్థకము (*kratōn*). వారు కలిగియుండిన అతిశయము వలన వారు శిరస్సును హత్తుకొనియుండలేదని అర్థమిచ్చుచున్నది. వారు యేసు బోధలను అంటిపెట్టుకొని యుండుట మానివేసి ఆయన యెడల విశ్వాసనీయమైనవారై యుండుట నుండి విరమించుకొన్నారు.

క్రైస్తవుడు క్రీస్తుతో కలిగియుండు సంబంధము అత్యంత ప్రాముఖ్యమైన అంశమై యున్నది. ఒకడు క్రీస్తునే అంటిపెట్టుకొని యున్నంత వరకు, వాడు ఆధ్యాత్మికముగా ఎదుగుచునే యుండును. ఈ సంబంధమును తెంచుకొన్నవాడు, వాడిపోవును గనుక అగ్నిలో పారవేయబడును (యోహాను 15:5, 6).

క్రీస్తు శరీరములోని (సంఘము) వారెవరైనను శిరస్సును హత్తుకొని యుండుట మానుకొన్నట్లయితే, వాడు స్వధర్మ భ్రష్టుడగును. ఇంతేగాక, బాల్య దశలోనే నిలిచిపోయి శారీరక మనస్సును మించి ఎదుగనివాడు ఆధ్యాత్మిక వాస్తవములను అవగాహన చేసికొనలేడు (1 కొరింథీయులకు 2:14–3:3). యేసునే, సంఘమునకు శిరస్సైయున్నవానినే, హత్తుకొని యుండుటకు విఫలులగు వారెవరికైనా ఇది సంభవించును. ఆయననే స్థిరముగా హత్తుకొని యుంటూ, ఆయన బోధలనే అనుసరించుచుండుట, యేసుతో గల సంబంధమును అట్టిపెట్టుకొనియుండి ఆయనలో లభ్యమగు ఆధ్యాత్మిక పోషణను సంపాదించుకొనుటకు గల ఒకే ఒక మార్గమై యున్నది.

### "ఆ శిరస్సు మూలముగా సర్వశరీరము ..." (2:19బి)

గ్రీకు భాషలోని, (*ex hou*, ఎవరినుండైతే అని అనువదింపబడిన) పదజాలము

19ఎ వచనములలో నున్న “శిరస్సు” (*kephalē*), అని అర్థమిచ్చు పదమును మార్పుచేసి మెరుగుపర్చుచున్నది. “మూలముగా” అను పదము పుంలింగములో నున్నది, “శిరస్సు” స్త్రీలింగములో నున్నది. ఈ హేతువును బట్టి, “శిరస్సు” యేసును సూచించుటలేదని కొందరు వారి తుది అభిప్రాయమును వెలిబుచ్చుచున్నారు. స్క్వైజర్ ఈ ఆక్షేపణకు ఇలా సమాధానమిచ్చుచున్నాడు: “గ్రీకు భాషలో ‘శిరస్సు’ స్త్రీలింగమునకు సంబంధించినదైనప్పటికిని, రచయిత పులింగ సంబంధ వాచకమును ఉపయోగించునంతగా సావధానమంతా క్రీస్తు మీదనే కేంద్రీకరింపబడి యున్నది.”[13] ఇతర వాక్యభాగములలో యేసు శరీరమునకు “శిరస్సు” అయియున్నాడని పిలువబడుచున్నాడు (1 కొరింథీయులకు 11:3; ఎఫెసీయులకు 1:22; 4:15; 5:23; కొలొస్సయులకు 1:18; 2:10).

“మూలముగా” అను పదము **సర్వ శరీరము** యొక్క ఎదుగుదలకు సమకూర్పునిచ్చు పోషణ మూలాధారమును పరోక్షంగా సూచించుచున్నది. ఉద్ఘాటన “సర్వ” మరియు “మూలముగా” అను పదములపై ఉండవలెను, ఏలయనగా శిరస్సు నుండి ఎదుగుదలను పొందుకొనునది కేవలము కొద్ది మంది సభ్యులు మాత్రమే కాదు. వారు శిరస్సుతోను, ఇతర సభ్యులతోను కలిగియుండు సంబంధము మూలమున మాత్రమే సర్వ శరీరములోని ప్రతి సభ్యుడు ఎదుగగలడు.

యేసుతో సంఘమను శరీరము కలిగియుండు సంబంధము ఆధ్యాత్మిక అభివృద్ధికి అత్యావశ్యకమైనదై యున్నది. ప్రతి యొక్క సభ్యుడు సరఫరాచేయు ప్రయోజనముల ద్వారా శరీరములోని ప్రతి సభ్యుని ఆధ్యాత్మిక అక్కరలను ఆయన సమకూర్చును. శరీరములోని ప్రతి అవయవము శరీరమంతటి శ్రేయస్సు గూర్చి తగు శ్రద్ధవహించుటకు దాని పని అది చేయునప్పుడు శరీరము ఉత్తమముగా పనిచేయుచుండును. సంఘ సభ్యుల మధ్య నుండు సరైన సంబంధమును ఉదాహరణముగా చిత్రీకరించుటకు పౌలు మరొక మానవ శరీరమును సాదృశ్యముగా ఉపయోగించాడు (1 కొరింథీయులకు 12:14–26; ఎఫెసీయులకు 4:15, 16).

### “కీళ్లచేతను నరముల చేతను పోషింపబడి అతుకబడినదై, దేవుని వలన వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది” (2:19బి)

వారు ఎదుగవలెనంటే, ఏమి చేయవలెనో కొలొస్సయులకు తెలియజేయుటకు పౌలు రెండు వర్తమానకాలిక శత్రర్థకములను, *epichorēgoumenon* (సరఫరా చేయబడియున్న) మరియు *sumbibazomenon* (కలిపి యుంచబడిన) ఉపయోగించాడు. ఈ రెండు గ్రీకు పదములు కూడా కొనసాగుచున్న చర్యను వ్యక్తము చేయుచున్నవి. ఆధ్యాత్మిక పోషణతో శరీరము నిరంతరాయముగా సరఫరా చేయబడుచు, కలిపి యుండబడినట్లయితే, అది ఎదుగుచుండును. శరీరము ఏ భాగానికి ఆ భాగము ముక్కలు చేయబడినట్లయితే, శిరస్సు నుండి వేరుచేయబడినట్లయితే, అది ఎదుగజాలదు. గనుకనే ఆయనను వెంబడించువారు ఏకమై యుండవలెను (యోహాను 17:20–23) కానీ విభాగింపబడి (1 కొరింథీయులకు 1:10) కాదు అని యేసు ఆశించుచున్నాడు. యేసు చుట్టూర కట్టబడినంతవరకు, శిరస్సు, సంఘము లోపల ఎదుగుదలను ఉద్దీపనము చేయగలదు, అయితే విభజన సంఘమునకు త్వరలో విధ్వంసము చేయును. యేసుతో గల సన్నిహిత సంబంధముపై ఆధారపడియున్న

ఐకమత్యము లేకుండుట, ఏ సంఘములోనైనను కలుగుచుండవలసిన అభివృద్ధికిగొప్ప ఆట ంకములలో ఒకటై యున్నది.

అభివృద్ధిపొందుచున్నది (*auxō*) అనగా, శరీరము సరఫరా చేయబడుచు కలిపి యుంచబడుచున్నందు వలన, పరిపూర్ణతచెందుచుండు ప్రక్రియ కొనసాగుచుండును. ఎదుగుదలకు కీళ్లు మరియు నరములు మూలాధారములై యున్నవని పౌలు శాస్త్రీయమైన దృష్టికోణంలో వాదించుటలేదు. కీళ్లు శరీరమునకు వంగేగుణమును మరియు కదలే గుణమును ఇచ్చును. నరములు శరీరమును కలిపి యుంచి కీళ్లు మరియు శరీరములోని సభ్యులు కలిసి పనిచేయునట్లు వాటికి తోడ్పడును. శిరస్సుతో సహకరించుచూ, కదలికలు, పోషణ, ఎదుగుదల, మరియు శరీరమును గూర్చిన సంపూర్తి శ్రద్ధ వహింపబడుచుండునట్లు, ప్రతి ఒక్కటి అత్యావశ్యకమైనదై యున్నది.

సర్వశరీరము సంక్షేమముగా నుండునట్లు శరీరము కలిపియుంచబడి సరఫరా చేయబడుచుండవలెనని పౌలు ఉద్దేశమై యుండినది. అవన్నీ కూడ శిరస్సుతో సహకరించుట వలన, సర్వశరీరము యొక్క పోషణ మరియు శ్రద్ధ సాధ్యమగుచుండును. శరీరమంతటి మేలు నిమిత్తము పనిచేయునట్లు ప్రతి అవయవమునకు అది చేయవలసిన దేని పని దానికున్నది. కీళ్లు మరియు నరములు లేనట్లయితే, శరీరము ముక్కలు ముక్కలుగా విడిపోయి అది పనిచేయలేదు. శిరస్సు లేనట్లయితే, శరీరమునకు నియంత్రణ, నిర్దేశనము, మరియు శ్రద్ధ ఉండవు. అవయవములన్నియు కలిసి పనిచేయుచు శిరస్సుతో సహకరించినప్పుడు, శరీరము ఎదుగగలదు మరియు చక్కగా పనిచేయగలదు.

జీర్ణకారి మండలము ఆహారమును జీర్ణము చేసినట్లు, రక్తప్రసరణ మండలము పోషణను శరీరమంతటికి సరఫరా చేసినట్లే శరీరమునకు పోషణ "కీళ్లు మరియు నరముల" ద్వారా సరఫరా చేయబడదు. శరీరము యొక్క ఈ పనులను పౌలు పరోక్షంగా ప్రస్తావించియుండవలెనని అనుకొనువారు, ఆయన చెప్పుచుండిన అసలు అంశమును అర్థంచేసికొనలేరు. శరీరములోని ప్రతి అవయవము కూడ సర్వశరీరము యొక్క శ్రేయస్సు నిమిత్తము పనిచేయవలసి యున్నదని ఆయన బోధించుచుండెను. శరీరము తనను తాను పోషించుకొనుటకు అది చేయు ఆ యా పనుల గూర్చిన కచ్చితమైన ఈ వర్ణన పౌలు కాలము నాటి వైద్య మరియు శాస్త్రీయమైన బోధనకు భిన్నమైనదై యున్నది.

శరీరముతో, ఎదుగుదలకు అవసరమైయున్న ఒకే ఒక మూలాధారముతో, వారు కలిగియుండిన సంబంధమును అబద్ధ బోధకులు తెంచేసుకొన్నారని పౌలు నేర్పించుచుండిన సత్యమై యున్నది. ఈ సంబంధమును తెంచివేసికొనుట వలన శరీరము యొక్క ఎదుగుదల కడతేర్చబడుతుంది, చివరకు అది మరణిస్తుంది. సంఘము యేసును స్థిరముగా హత్తుకొని సంఘములో ప్రతి సభ్యుని ఆధ్యాత్మికాభివృద్ధిని ఆకాంక్షించినప్పుడు మాత్రమే సంఘములో ఆధ్యాత్మిక ఎదుగుదల కలుగుచుండును.

సంఘము ఎదుగుచు తనంతట తాను బలపడునట్లు దేవుడు సంఘములో కొందరు నాయకులను ఉంచాడని పౌలు ఎఫెసీయులకు 4:11–16లో బోధించాడు. ఎదుగుదలకు మూలాధారమైన వనరులను అనగా: వాక్యమును (1 పేతురు 2:2), మరియు పరిశుద్ధాత్మ వలని సహాయమును (ఎఫెసీయులకు 3:16) సమకూర్చువాడు దేవుడే. దేవుని సహాయము లేకుండా, శరీరము ఫలించనేరదు (యోహాను 15:4, 5); మరియు అవయవములు సరైన

విధముగా పనులు చేయకుండా, శరీరము ఎదుగనేరదు. శరీరము యొక్క శ్రేయస్సు మీద ఆధారపడి యున్నది, మరియు శిరస్సు యొక్క ఆశలు అమలుపర్చబడుట శరీరము మీద ఆధారపడియున్నది. ఎదుగుదలకు అవసరమైయున్న మూలాధారమును దేవుడు సరఫరా చేయును గనుక దేవుడిచ్చు పోషణ శరీరములోని ప్రతి అవయవమునకు చేరునట్లు చూచుటకు నానావిధమైన అవయవములు అవసరమై యున్నవి. శరీరము సరైన రీతిలో దేవునితో సహకరించుచు అది ఎదుగుటకు అంశములను ఆయన నుండి పొందినప్పుడు మాత్రమే ఎదుగుదల జరుగును.

శిరస్సు, కీళ్లు, మరియు నరములు అను విషయములను అక్షరార్థముగా కాకుండా, అలంకార రీతిలోఅర్థంచేసికొనవలెను. పౌలు యొక్క ఉదాహరణములో క్రీస్తు శిరస్సై యున్నాడు, శరీరము – దాని కీళ్లు మరియు నరములతో కూడ – సంఘమై యున్నది. శరీరము శిరస్సుతో సహకరించినప్పుడు మరియు శరీరములోని ప్రతి అవయవము శరీరమంతటి శ్రేయస్సు దృష్ట్యా దేని పని అది చక్కగా చేసినప్పుడు శరీరము సాధ్యమైనంత అధికంగా ఎదుగగలదు.

## లోకముయొక్క మూలపాఠముల విషయమై క్రీస్తుతో కూడ మరణించుట (2:20–23)

**20–22 మీరు క్రీస్తుతో కూడ లోకము యొక్క మూల పాఠముల విషయమై మృతిపొందినవారైతే లోకములో బ్రదుకుచున్నట్టుగా మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి చేత పట్టుకొనవద్దు, రుచిచూడవద్దు, ముట్టవద్దు, అను విధులకు మీరు లోబడ నేల? అవన్నియు వాడుకొనుటచేత నశించిపోవును. 23 అట్టివి స్వేచ్ఛారాధన విషయములోను, వినయ విషయములోను దేహశిక్ష విషయములోను జ్ఞానరూపకమైనవని యెంచబడుచున్న వేగాని, శరీరేచ్ఛానిగ్రహ విషయములో ఏమాత్రమును ఎన్నిక చేయదగినవి కావు.**

18 మరియు 19 వచనములలో, అబద్ధ బోధలు కొలొస్సయులను క్రీస్తు నుండి దూరముచేయగలవని పౌలు నొక్కివక్కాణించాడు. ఇలా సంభవింపకుండా చూచుకొనవలెనని వారిని హెచ్చరించక మునుపు, ఆయన దేవుని అనగా సృష్టికర్తయైనవాడు, సంఘముతో సహా సమస్తమునకు శిరస్సై యున్నవాడు, దేవునితో సమాధానపడుటకు ఆధారమైనవాని స్వరూపమై యున్నాడని చెప్పుచు పౌలు క్రీస్తు యొక్క ఆధిక్యమును మరియు అధికారమును ధ్రువీకరించాడు (1:15–20). బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయన యందే కలవు, దేవత్వము యొక్క సర్వసంపూర్ణత ఆయనయందే కలదు, మరియు మనము సంపూర్ణులముగా చేయబడుటకైన అవకాశము సహితము ఆయనయందే ఉన్నది. కొలొస్సయిలోని క్రైస్తవులలో నుండి వారి పాపిష్ఠి శరీరేచ్ఛలు తీసివేయబడినవి మరియు వారి పాపములన్నియును ఆయనయందే క్షమింపబడినవి (2:3–13).

ఈ హేతువులనుబట్టి, కొలొస్సయులు యేసులో నిలిచియుండి ఆయనను మాత్రమే వెంబడింపవలసినవారై యుండిరి. అబద్ధ సిద్ధాంతముల దూరముగా నుండునట్లు పౌలు ఇతర కారణములను కూడ తెలియజెప్పుచున్నాడు:

(1) ధర్మశాస్త్రము అడ్డములేకుండ ఎత్తివేయబడి సిలువకు కొట్టబడినది (2:14). అయితే ఇది దాని క్రింద ఉండినవారిని బానిసలుగా చేసినది, కానీ వారికి స్వాతంత్ర్యము నివ్వలేదు. అది వారికి జీవమును కలుగజేయలేదు, కానీ మరణము తెచ్చినది.

(2) అది యూదీయమైనదైనా లేక అన్యమతమునకు సంబంధించినదైనా, విభిన్న పూజా విధానముల అభ్యాసము, అటు స్వాతంత్ర్యము నివ్వలేదు, ఇటు ఆధ్యాత్మిక ఎదుగుదలను కూడ కలుగజేయలేదు. వాటిని పాటించినవారిని అవి వాటికి బానిసలుగా చేసికొనినవి (2:8). ఇటువంటి అభ్యాసములను అనుసరించినవారి బహుమానము అపహరింపబడును.

20–23 వచనములలో పౌలు చేసిన ఉపదేశములను ఈ సత్యములు నేపథ్యంను సమకూర్చినవి. ఇచ్చట, శరీరేచ్ఛలను నియంత్రించుట కొరకైన ఆదేశములు పాపిష్ఠి శరీరేచ్ఛల నుండి స్వాతంత్రమును ఇవ్వలేకపోయినవని ఆయన ఉద్ఘాటించి చెప్పాడు. దానికి బదులుగా, లౌకికమైన నియమములు వాటిని అనుసరించినవారిని అవి బానిసలుగా చేసినవి. కొలొస్సయులు లోకము యొక్క నియమ నిబంధనలకు క్రీస్తుతో కూడ చచ్చిపోయినవారై యుండిరి. పౌలు పరోక్షంగా ప్రస్తావించుచుండిన నిబంధనలు నశించిపోవు వాటి స్వభావమునుబట్టి విలువంటూ ఏమియులేని విషయములను ఏలుచున్నవి.

స్వాతంత్ర్యము మరియు ఆత్మ నిగ్రహమునకు ఒకే ఒక మూలాధారమైన వానిని, క్రీస్తును హత్తుకొని యుండుట, ఆధ్యాత్మిక ఎదుగుదలకు, క్రైస్తవ స్వేచ్ఛకు, మరియు పరలోక ప్రవేశమునకు మార్గమై యున్నది. జీవితంలో యేసు మనకివ్వగల విషయములను ఇతరమైన ఏ విధానమైనను మనకు సమకూర్చలేదు.

### “మీరు క్రీస్తుతో కూడ లోకము యొక్క మూలపాఠముల విషయమై మృతిపొందినవారైతే ...” (2:20ఎ)

కొలస్సయులు **క్రీస్తుతో కూడ మృతిచెందారు.** వారి నూతన జీవితములు క్రీస్తుకు ప్రతిష్ఠింపబడునట్లు, ఇది వరకటి వారి పాత జీవిత విధానములు రద్దుచేయబడవలసినవై యుండినవి. ఒక అలంకార అవగాహన ప్రకారము, వారు ఆయన మరణమును మరియు ఆయన మరణములో గల సదుద్దేశమును – అనగా, పాప విమోచనములో – పంచుకొన్నారు. పాపిష్ఠియైన లౌకిక అలవాట్ల నుండి వారు తప్పించుకొన్నారు కాబట్టి లౌకిక నియమములకు బదులుగా వారు యేసు విషయములో సజీవులై యుండవలసినది.

బాప్తిస్మము దానిని పొందినవారిని క్రీస్తు మరణము లోనికి తెచ్చునని వ్రాస్తూ, రోమీయులకు 6:3లో పౌలు బాప్తిస్మమును క్రీస్తు మరణముతో జోడించాడు. “మనము బాప్తిస్మము వలన ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి ... మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు ... ఆయనతో కూడ సిలువవేయబడితిమి” అని కూడా ఆయన చెప్పాడు (రోమీయులకు 6:4–6). ఆయన క్రీస్తుతో కూడ సిలువవేయబడెనని చెప్పుచు ఇదే అభిప్రాయమును ఆయన అభివ్యక్తము చేసాడు (గలతీయులకు 2:20). ఇది ఆయన జీవితమును బహు గొప్పగా ప్రభావితము చేసినట్లు తెలియుచున్నది, ఏలయనగా “ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు” అని ఆయన రచించాడు. కొలొస్సయులకు 2:20ఎలోని “మృతిపొందిన” అను పదము క్రీస్తుతో కూడ అనుభవింపబడు మరణము సంపూర్ణమును, చిట్టచివరిదియునై యున్నదని సూచించు నిర్ణీతంకాని క్రియా

రూపము నుండి అనువదింపబడినది. గలతీయులకు 2:20లో ఆయన క్రీస్తుతో కూడ సిలువవేయబడి, క్రీస్తుతో కూడ సిలువవేయబడిన పరిస్థితిలోనే కొనసాగుచుండెనని అర్థమిచ్చు ఒక అసమాపక క్రియా రూపమును ఆయన ఉపయోగించాడు.

క్రైస్తవులు యిక మీదట పాపమునకు దాసులై యుండకూడదని పౌలు ఉపదేశించాడు (రోమీయులకు 6:1–7). బాప్తిస్మము వలన యేసు మరణములో పాలుపొందినవారు పాపమునకు మృతిచెంది యున్నారు. ఒక నూతనమైన జీవితమును జీవించునట్లు కొలొస్సయులు పాపము యొక్క అధికారములోనుండి విడుదల చేయబడ్డారు. యేసుతో కూడ మరణించుట వలన వారు **లోకము యొక్క మూల పాఠముల విషయమై** మరణించినవారుగా అది పరిణమించవలెనని వారికి పౌలు 20వ వచనములో గుర్తుచేసాడు.

లోకము యొక్క నియమనిబంధనలలో జీవమేమియును లేదు. కొలొస్సయులు ఆ నియమములకు మృతిచెందుట ద్వారా లోక నియమముల నుండి తప్పించుకొన్నారు. వారి పూర్వపు జీవితములలో, వారు క్రీస్తునందలి జీవితమునకు మరణించినవారుగాను, లోకమునకు జీవించినవారునై యుండిరి; వారి ప్రస్తుత జీవితముల యందు, వారు లోకము విషయమై మృతిచెందినవారుగాను క్రీస్తు విషయమై సజీవులునై యున్నారు. వారు లోక నియమములకు మృతిచెందియున్నారు గనుక యిక మీదట వారు అట్టి నియమముల ప్రకారము జీవించకూడదు.

అయితే అను పదము ఇక్కడ వాడబడుట వలన, క్రీస్తుతో కూడ వారు మృతిచెందిన విషయమును పౌలు ప్రశ్నించుచుండెనని అర్థము కాదు. "గ్రీకు భాషా పదము ఒక హేత్వర్థక ఉపవాక్యమై యున్నది, 'మీరుపొందినవారైతే' (RSV), ఇది ఒక అలంకారయుక్తమైన ఉపకరణమై యున్నది గనుక సందేహమును కలుగజేయదు; ఇది ఒక వాస్తవమును తెలియజెప్పు రీతియై యున్నది, దీని నుండి కొన్ని పరిణామములు తార్కికంగా నిర్ణయింపబడినవి."[14]

వారు "క్రీస్తుతో కూడ మృతిచెందిరి" అనునది ఎంత వరకు వాస్తవమని సందేహాత్మకంగా ప్రశ్నించుటకు బదులుగా, క్రీస్తు మరణములో పాలుపంచుకొనుట వలన కలుగవలసిన ఫలితమేమై యుండెనో పౌలు చూపించుచుండెను. వారు బాప్తిస్మములో క్రీస్తుతో కూడ పాతిపెట్టబడి లేపబడినవారైతే వారి జీవిత దృష్టికోణములో కలిగిన మార్పు కనబడవలసి యుండినది (వచనము 12). దీని ఫలితార్థము "లోకము యొక్క మూల పాఠములకు" మృతిచెందుటయు, దాని వెనువెంట క్రీస్తు కొరకు ఒకనూతన జీవితము జీవించుటయునై యుండవలెను.

వారిని యిక మీదట 20–22 వచనములలో పేర్కొనబడిన "లోకము యొక్క మూల పాఠములు" (*stoicheiōn tou kosmou*) నియంత్రించకూడదని కొలొస్సయులు గ్రహించవలెనని పౌలు ఆశించుచుండెను (2:8డి గూర్చిన చర్చ చూడుము). వారు క్రీస్తు యొక్క మరణము మరియు పాతిపెట్టబడుటలో పాలుపొందుట ద్వారా కొలొస్సయులు ఈ మూల పాఠముల విషయమై మృతిచెందారు. లోక సంబంధమైన తత్వశాస్త్రములకు మృతిచెందినవారై, క్రీస్తుతో కూడ కలిగియుండవలసిన సంబంధము గూర్చి అవి ప్రయోజనకరమైనవై యుండగలవన్నట్లు ఈ సహోదరులు యిక మీదట వాటికి లోబడకూడదు.

**"లోకములో బ్రదుకుచున్నట్టుగా, ... అను విధులకు మీరు లోబడనేల?" (2:20బి)**

"మీరు లోకసంబంధులు కారు; నేను మిమ్మును లోకములోనుండి ఏర్పరచుకొంటిని" అని యేసు అపొస్తలుల విషయమై సెలవిచ్చాడు (యోహాను 15:19బి). "మీరు లోకములో ఉన్నారు" (యోహాను 17:11ఎ) అనియు; "వారు లోకసంబంధులు కారు" (యోహాను 17:14, 16) అనియు యేసు తన తండ్రికి చేసిన ప్రార్థనలో పలికాడు. క్రైస్తవులు ఈ లోక మర్యాదను అనుసరించకుండా వారు ఈ లోకములో జీవించుట వారి లక్ష్యమై యుండవలెను (రోమీయులకు 12:2).

మనము పాపము చేయుటకు దోహదపడు శోధనలతో నిండియున్న ఈ లోకములో ఉన్నాము, కానీ దానిలో భాగము కాదని మనము గ్రహించవలెను. మనము ఈ లోకములో జీవించుట నుండి తప్పించుకొనలేనప్పటికిని, లోకము మన జీవితములలో ఉండకుండా జాగ్రత్త వహించగలము. ఈ లోకములో "జీవించునప్పుడు" (*zōntes*, "జీవించుటకు కొనసాగుచుండుట") మనము లోకమును ఏలుచుండు అవే నియమముల చేత నియంత్రింపబడకూడదని మనము తెలిసికొనవలెను.

1:6లో పౌలు "లోకము" (*kosmos*) అను విషయమును ప్రస్తావించినప్పుడు ఆయన భౌగోళిక విశ్వము గూర్చి మాటలాడుచుండెను. అదే పదము ఈ వాక్యభాగములో 'కొలొస్సయులు జీవించుచుండిన సమాజము' అను అర్థమిచ్చునట్లు పౌలు దానిని ఉపయోగించాడు.

విధులకు (మిమ్మును మీరు) లోబడుట – ఈ పదములు ఒకే గ్రీకు పదము *dogmatizesthe* యొక్క అనువాదమై యున్నవి. ఈ క్రియ 2:13లోని *dogmata* ("ఆజ్ఞలు") అను నామవాచక పదమునకు దగ్గరి సంబంధము గలదై యున్నది. ఈ రెండు పదములు ఒకే మూలము నుండి నిర్మింపబడినవై యున్నప్పటికిని, 20బి వచనములలోని పౌలు ప్రస్తావన అదే శాసనములకు సంబంధించినది కాదు. 2:14లో, దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రములోని కట్టడలు మరియు శాసనముల గూర్చి ఆయన మాటలాడుచుండెను. 20బిలో, మానవ ఆలోచనల చేత రూపొందింపబడిన చట్టము సంబంధమైన శాసనముల గూర్చి ఆయన చెప్పుచుండెను.

దేవుని నియమముల నుండి వైదొలగువారు సర్వసాధారణంగా స్వతంత్రమును వెదకుచుండు సందర్భములో ఆలాగున చేయుదురు; దేవుని నియమములు అత్యంత ఆంక్షాపూర్వకమైనవై యున్నవని వారనుకొందురు. స్వతంత్రము కొరకైన నిబంధనలు స్వతంత్రమును తెచ్చిపెట్టవు, కానీ వాస్తవమునకు అవి వారిని బానిసలుగా చేయునని వారు అర్థంచేసికొనరు (2 పేతురు 2:19; కూడ చూడు యోహాను 8:34; రోమీయులకు 6:16). ఆనందమును అనుభవించుటకు మంచి నియమములు ఆవశ్యకమై యున్నవి. ఎటువంటి నియమములు లేనట్లయితే, ఆధ్యాత్మికమైన మరియు శారీరకమైన బానిసత్వమునే తెచ్చిపెట్టును. మోటారు వాహనములు, పాదచారులు రోడ్డుపై పయనించుటను నియంత్రించుటకు అవసరమైన నియమనిబంధనలు లేని ఒక పెద్ద నగరంలో వాహనమును నడిపించుటకు ప్రయత్నించినట్లయితే పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి. రోడ్డు ప్రమాదములు అనివార్యమైనవగును, రవాణా వ్యవస్థకు ప్రతిష్టంభన ఏర్పడును. ప్రాపంచిక

వాంఛలను మన స్వాధీనంలో నియంత్రించుకొనుచు, పాపమును జయించుచు, ఆధ్యాత్మిక స్వాతంత్రమును సంపాదించుకొనుటకు అవసరమైన సమర్థతను మనకు యేసు బోధలు మాత్రమే సమకూర్చగలవు.

**“చేత పట్టుకొనవద్దు, రుచి చూడవద్దు, ముట్టవద్దు అను విధులకు ...” (2:21)**

వారిని బానిసలుగా చేయుచుండిన ఆ నిబంధనలు ఏమైయుండినవి? పౌలు కొన్ని ఉదాహరణములు ఇచ్చాడు: **“చేత పట్టుకొనవద్దు, రుచి చూడవద్దు, ముట్టవద్దు!”** మొ॥. ఈ నిబంధనలు అవరోహణ క్రమములో ఇవ్వబడినవి; “చేత పట్టుకొనుట” అత్యంత బలమైన పదమై యున్నది, దాని తరువాత “రుచి” మరియు “ముట్టుకొనుట.” సామాన్య తాకిడి, రుచి చూచుట ఉన్నంత గంభీరమైనదిగా ఉండదు, లేక రుచి చూచుట చేతితో పట్టుకొనుచున్నంత పెద్ద విషయమై యుండదు. కొలొస్సయులకు సుపరిచితమై యుండిన నిబంధనలు చేత పట్టుకొనుట, రుచిచూచుట, లేక ముట్టుకొనుటను నిషేధించినవి.

అబద్ధ బోధకుని యొద్ద “... (చేయ) వద్దు/కూడదు” నిబంధనల జాబితా ఉండినది. అయితే యేసు బోధల తీరు ఇది కాదు. వ్యతిరేకార్థకమైన విషయములకు దూరముగా ఉన్నంత మాత్రాన అది నిర్మాణాత్మకమైన జీవిత విధానమును పుట్టించనవసరము లేదు. నిర్మాణాత్మకమైన విషయములకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి వాటిపై దృష్టి నిలుపుట ద్వారా వ్యతిరేకార్థకమైన విషయములకు ఉత్తమంగా తొలగించవచ్చును (రోమీయులకు 13:8–11); ఏదిఏమైనా, క్రైస్తవత్వములో “... (చేయ) వద్దు/కూడదు”కు సంబంధించిన నియమములు మరియు “... (ఇది/ఇలా) చేయుము”కు సంబంధించిన బోధనలున్నవి.

క్రొత్త నిబంధనను జాగ్రత్తగా చదివినట్లయితే, యేసు తరచుగా, “... (చేయ) వద్దు/కూడదు” గూర్చి చెప్పాడని అది మనకు బయలుపర్చును. కొండ మీద ప్రసంగములో (మత్తయి 5–7 అధ్యాయము), ఆయన ఇలా చెప్పాడు,

- “ఒట్టు పెట్టుకొనవద్దు” (5:34).
- “నీ కుడి చెయ్యి చేయునది నీ యెడమ చేతికి తెలియకూడదు” (6:3).
- “వ్యర్థమైన మాటలు వచింపవద్దు” (6:7).
- “వారి వలె ఉండకూడదు” (6:8).
- “భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు” (6:19).
- “చింతించవద్దు” (6:25; వచనాలు 31, 34 చూడుము).
- “తీర్పు తీర్చకూడదు” (7:1).
- “పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకూడదు” (7:6).

కొండ మీద ప్రసంగములోని ఇతర ఘోషనలు తప్పుడు పనులు చేయుట గూర్చి హెచ్చరించుచున్నవి. చేయవలసినవేమిటో ఉద్భోధించెడి నిర్మాణాత్మకమైన బోధన ముఖ్యమైనదే, కానీ వారు చేయకూడనివేమిటో వాటి గూర్చి కూడ ఉపదేశకుడు ప్రజలకు తెలియజెప్పవలెను.

కొలొస్సయులు దూరముగా ఉండవలసిన కొన్ని ఆజ్ఞలను ఉల్లేఖించి చెప్పుచు, పౌలు వాటిని ఉదాహరణంగా చిత్రీకరించాడు. బహుశా కొలొస్సయులు సుపరిచితులై

యుండినది ఈ సామాన్య జాబితాయే అయియుండును. సమాజములో నేర్పింపబడుచుండిన నిబంధనలన్నింటిని ఒక జాబితాగా వారికీయవలెననునది ఆయన ఉద్దేశముకాదు, కానీ ఆయన మనస్సులో ఉండిన ఆజ్ఞల మచ్చుతునకలను మాత్రమే వారికి తెలియజేయవలెనని ఆశించాడు. ఈ నిబంధనలు "మోషే ధర్మశాస్త్రములోని నిషేధాజ్ఞలై యున్నవి, పరిసయ్యుల సిద్ధాంత పాఠశాలల చేత అభివృద్ధి చేయబడి, అవి అతిశయోక్తులుగా చెప్పబడినవి" అని H. C. G. Moule భావించాడు.[15] బహుశా, ఎక్కువగా అవి మానవ కల్పితమైన ఆజ్ఞలై యుండును, వీటినే కొందరు మోషే ధర్మశాస్త్రముగా ఎంచారు. నిర్దిష్టమైన ఈ నిబంధనలు తీవ్రముగా ఆంక్షాపూర్వకమును కొన్ని పర్యాయములు శారీరకమైన దురభ్యాసముల ద్వారా దైవభక్తిని పుట్టించవలెనను ఉద్దేశముతో రూపొందింపబడినవి. Moule ఇంకా ఇలా వ్రాయుచున్నాడు,

> స్పష్టంగా, వాటిలో ఏవైనను మోషే ధర్మశాస్త్రమునకు సంబంధించినవై యున్నంత వరకు, పరిశుద్ధుడైన పౌలు అవి *వాటి వాటి కాలములోను వాటి వాటి ఉద్దేశములలోను* కలిగియున్న దైవికమైన అధికారమును సంపూర్ణంగా గుర్తిస్తాడు. కానీ వాటి కాలము చెల్లిపోయి, వాటి ఉద్దేశములు క్రీస్తునందు నెరవేరినవి. గనుక వాటిని ఇప్పుడు బలవంతాన రుద్దుట అనగా దేవుని శాసనమును మానవుని నిర్హేతుకమైన ఉపయోగము నిమిత్తమే ఈ పని చేయబడుచున్నదని అర్థము.[16]

పాత నిబంధన నియమములను ప్రజలపై క్రైస్తవ యుగములో కట్టుబాటుచేయువారైనను, వారు ఆ పని మానవాధికారముతోనే చేయుచున్నారు, కానీ దేవుని అధికారముతో కాదు.

పౌలు మానవుల చేత నియమితమైన పౌర నియమములను సూచించుచుండెనని కొందరనుకొనుచున్నారు. ఏది ఏమైనా, ఇది ఆయన బోధనయై యుండదు, ఏలయనగా ప్రభుత్వ సంబంధమైన నిబంధనలకు క్రైస్తవులు లోబడవలెనని వారు ఆజ్ఞాపింపబడి యున్నారు. "ప్రతివాడును పై అధికారులకు లోబడి యుండవలెను ..." (రోమీయులకు 13:1-4; తీతు 3:1 చూడుము); "మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి" (1 పేతురు 2:13ఎ). పౌలు చేత ఇక్కడ పేర్కొనబడినటువంటి నిబంధనలు ప్రభుత్వ శాసనములు కావు; విశేషంగా, ఆయన నైతికముగా ప్రయోజనములేని స్వల్పమైనవైన నీతిశాస్త్రము మరియు మతమునకు సంబంధించిన నియంత్రణలను సూచించుచుండెను.

పౌలు ఒక జాబితాగా ఇచ్చిన ముివ్విధములైన నిషేధములను ఒక దాని నుండి మరొక దానిని విచక్షణాసహితముగా గుర్తించుట సులభం కాదు. ఆయన భౌతిక నిర్బంధముల గూర్చి వ్రాయుచుండెను, నిత్యమైనవి, అదృశ్యమైనవి, ఆధ్యాత్మిక ప్రపంచమునకు సంబంధించిన విషయముల గూర్చి కాదు (2 కొరింథీయులకు 4:18). చర్చింపబడుచున్న నియమములు నశించు ప్రపంచ సంబంధమైన, భౌతిక ప్రపంచ సంబంధమైన, విషయములను ఏలుబడి చేయుచుండెను గనుక ఆధ్యాత్మికత్వమును కలుగజేయుటలో వాటికి స్వాభావికమైన విలువ ఏమియు లేదు.

(1) "చేత పట్టుకొనుట" (*hapsē*, *haptō* నుండి వచ్చినది) అను పదము ఒక స్త్రీని ముట్టుకొనిన సందర్భములో వాడబడినప్పుడు "లైంగిక సంబంధము" కలిగియుండుట అను అర్థమునిచ్చును (1 కొరింథీయులకు 7:1). అది తరచుగా, ఈ పదమునకు "ముట్టుకొనుట"

(మత్తయి 8:3, 15) లేక "పట్టుకొని విడువకుండు" (యోహాను 20:17), మరియు కొన్ని పర్యాయములు ఈ వచనములో వలె "వంతు పుచ్చుకొనుట" లేక "చేత పట్టుకొనుట" అని అర్థమునిచ్చును. ఈ పదము యొక్క అర్థములో లైంగిక సంబంధములు మరియు ఆహార పదార్థములు కలుపుకొనబడి యుండవచ్చును. వారు ఆహారపదార్థములు ఆరగించుట మరియు వివాహము చేసికొనుట మానుకొనవలెనని ప్రజలు ఆజ్ఞాపింపబడుదురని పౌలు ప్రవచించాడు (1 తిమోతి 4:3). *Hapsē* అను పదమును వాడుట ద్వారా పౌలు లైంగిక సంబంధము గూర్చి మాత్రమే భావించాడను తుది అభిప్రాయమును కొందరు అభివ్యక్తము చేసారు. ఈ సందర్భములో దాని అర్థమునకు లైంగిక అభ్యాసములు సహితము చేర్చబడినప్పటికిని, ఎక్కువగా అది అన్నిటికి సంబంధించినదై యున్నది.

*Hapsē*, "చేత పట్టుకొనుట," అను పదము లైంగిక సంబంధములకు పరిమితము చేయబడలేదని చెప్పుటకు O'Brien మూడు హేతువులను నివేదించాడు:

> మొదటిగా, లైంగిక సంబంధముల విషయమైన నిషేదము గూర్చి (1 తిమోతి 4:3లో పేర్కొనబడిన అబద్ధ బోధకులు వివాహమును నిషేధించారు కానీ అక్కడ ఆట/"వివాహము చేసికొనుట" వాడబడినది) చూచాయగానున్న సూచన ఈ పత్రికలో మరెక్కడైననూ లేదు. రెండవదిగా, గ్రీకు పదము, a,ptomai ["చేత పట్టుకొనుట"], సందర్భానికి సరిపోయే ఈ అర్థముతో ప్రయోగింపబడినప్పుడు ఇదే ("చేత పట్టుకొనుట") (ఆదికాండము 20:4, 6; సామెతలు 6:29; 1 కొరింథీయులకు 7:1 పోల్చి చూడుము). దానికి ఇదే అర్థమని ప్రక్రియా సంబంధమైన వస్తువు స్పష్టంగా తెలియజెప్పుచున్నది. క్రియా పదమే విస్తృతమైన విషయాలకు అన్వయింపబడగలదు. మూడవదిగా, ఈ పదమునకు వెనువెంటనే నున్న మాటలు ("అవన్నియు వాడుకొనుట చేత నశించిపోవును" – 22 వచనము) ఆహారపానీయముల వంటి భౌతిక వస్తువులు దృష్టిలో ఉన్నవని సలహా ఇచ్చుచున్నవి: లైంగిక సంబంధమైన సంబంధములే అని అర్థమైయున్నట్లయితే 22ఎ వచనాలు వర్తించవు.[17]

(2) "రుచి చూచుట"ను (*geuō*), అక్షరార్థముగా చూచినట్లయితే, ఆహారపానీయముల విషయములో, "ఏదైన ఒక దానిని నోటితో రుచి చూచుట" అని అర్థమిచ్చును (మత్తయి 27:34; లూకా 14:24). అలంకారార్థముగా తీసికొన్నట్లయితే, ఏదో ఒక దానిని "అనుభవించుట" అని అర్థమిచ్చును (హెబ్రీయులకు 6:4, 5; 1 పేతురు 2:3) – ఉదా॥ మరణము (మత్తయి 16:28; యోహాను 8:52; హెబ్రీయులకు 2:9).

(3) "ముట్టుకొనుట" (*thinganō*), "చేత పట్టుకొనుట" అను పదమిచ్చు అదే అర్థమునిచ్చుచున్నప్పటికిని, మత సంబంధం కాని రచనలలో నైతిక సందర్భార్థము కలిగియున్నది. హెబ్రీయులకు 11:28లో, నున్న ఇదే పదము నాశనము చేయుట అని అర్థమిచ్చును, మరియు హెబ్రీయులకు 12:20లో, దేవుడు ధర్మశాస్త్రమును విడుదల చేసినప్పుడు ఒక జంతువు సీనాయి పర్వతమును తాకుటకు అది సూచించుచున్నది. 2:21లో నశించిపోవు ఈ జీవిత విషయములతో సంబంధము కలిగియుండకుండునట్లు ఆపుజేసికొనుట అని పౌలు అర్థమై యున్నది.

శరీరము యొక్క నిర్లక్ష్యము మరియు దుర్వినియోగము పవిత్రతను కలుగుజేయజాలదు లేక ఆత్మయొక్క బలహీనతలను బాగుపర్చదు. ఈ సామర్థ్యము అంతరంగములో నుండి వెలుపలికి వచ్చి శరీరములో వ్యక్తము చేయబడును. శోధనలు శరీరము ద్వారా

కలిగినప్పటికిని, శరీరమే చెడుకు మూలము కాదు.

**“(అవన్నియు వాడుకొనుటచేత నశించిపోవును)” (2:22ఎ)**

ఇక్కడ సరిగా అనువదింపబడినట్లు, ఇదొక అప్రధానమైన అభివ్యక్తమై యున్నది; లేదంటే, ఈ పదజాలమును దాని సందర్భములో వివరించుట కష్టమగును. పౌలు ఐహికమును, ప్రకృతి సిద్ధమును, చేత పట్టుకొనబడగల, ముట్టుకొనగల, మరియు రుచిచూడగల విషయములను సూచించుచుండెను. ఈ విషయములు ఉపయోగింపబడును, ఆ తరువాత అవి అంతమగును, కానీ ఆధ్యాత్మిక విషయములు ఎన్నటికిని నశింపనివై యున్నవి (1 యోహాను 2:15-17). ఆయన 22 మరియు 23బి వచనములలో పేర్కొని ఉదాహరణంగా వర్ణించిన ఆజ్ఞలను అనుసరింపకపోవుటకు గల మూడు కారణములను పౌలు 20 మరియు 21 వచనములలో సెలవిచ్చుచున్నాడు.

మొదటిదిగా, ఈ ఆజ్ఞలు నిత్యమైన విషయములకు సంబంధించినవి కావు కానీ విశేషంగా, లోకములోని తాత్కాలికమైన విషయములకు, ఒకసారి ఉపయోగింపబడిన తరువాత నిరుపయోగమైనవై నశించిపోవు విషయములకు సంబంధించినవై యున్నవి. ఇటువంటి ఆజ్ఞలను పాటించువారు ఏయే విషయములకు నిత్యమైన విలువ ఉన్నదో గ్రహించలేకపోతున్నారు. జీవితంలో ముఖ్యమైన విషయాల గూర్చి వారొక అబద్ధపు అవగాహన కలిగియున్నారు. చిరకాలము నిలిచియుండు విషయములు, తాత్కాలికమైయున్న విషయముల చేత నియంత్రింపబడుచున్నవనియు, నిత్యత్వము దృష్ట్యా, వాటికి విలువలేదనియు కొలొస్సయులు ఆలోచించునట్లు వారిని పురికొల్పుచున్నారు.

ఇచ్చట అపొస్తలుడు కనుపర్చుచున్న వైఖరి, వారి మానవ కల్పిత ఆజ్ఞల గూర్చి యేసు యూదులను ఖండించుచున్న విషయమునకు చక్కని అనురూపములో నున్నది. వారి సాంప్రదాయకమైన నిషేధములు దేవుని ఆజ్ఞలను ఉల్లఘించినవి (మార్కు 7:7, 8). వారి సాంప్రదాయములలో పారిశుద్ధ్య నియమములు మరియు ఆహార నిషేధములుండినవి, మరియు ఇవన్నీ వాటిని అభ్యసించువారి దైవభక్తిని పెంచునని వారు తలంచుచు, వీటిని వారు అవలంబించుటయేగాక ఇతరులు కూడ అవలంబించవలెనని వారిని కట్టుదిట్టము చేయుచుండిరి. అయితే ఇటువంటి భౌతికమైన నిషేధములకును దైవభక్తిని ఎటువంటి సంబంధము లేదని యేసు తేటపర్చాడు:

> “వెలుపలి నుండి మనుష్యుని లోపలికి పోవునదేదియు వాని నపవిత్రునిగా చేయజాలదని మీరు గ్రహింపకున్నారా?” ... “అది వాని హృదయములో ప్రవేశింపక కడుపులోనే ప్రవేశించి బహిర్భూమిలో విడువబడును; ఇట్లు అది భోజన పరపదార్థములన్నిటిని పవిత్రపరచును. మనుష్యుని లోపలి నుండి బయలు వెళ్లునది మనుష్యుని అపవిత్ర పరచును” (మార్కు 7:18బి-20).

మరొక చేట, ఆధ్యాత్మికమునైయున్న దేవునిరాజ్యము, “భోజనమును పానమును కాదు” అని పౌలు ఉద్ఘాటించి పలికాడు (రోమీయులకు 14:17ఎ). దేవుడు కడుపును మరియు భోజనపదార్థములను “నాశనము చేయును” (1 కొరింథీయులకు 6:13).

వైరాగ్యము కొరకే వైరాగ్యము పుచ్చుకొనుట వలన అది ఒకని సొంతమునకు ఎటువంటి ఆధ్యాత్మిక విలువనియ్యకపోగా, మేలుచేయదను సత్యమును నొక్కి చెప్పుచు, ఈ

వాక్యభాగములో పౌలు సన్యాసులకు సమాధానమిచ్చుచున్నాడు. క్రైస్తవ జీవితము దేవుని ఆధ్యాత్మిక విషయముల మీద కట్టబడి యున్నది; ఈ జీవితములోని నశించు విషయములు ఆధ్యాత్మికతను కలుగజేయగలవని తలంచు మానవులు కట్టుదిట్టము చేయు నియమముల మీద అది ఆధారపడునది కాదు. ఐహిక జీవితమునకు కొన్ని విషయములు అత్యావశ్యకమైనవై యున్నవి, కానీ క్రైస్తవుల జీవితములో దైవభక్తి కలుగజేయబడుటకును వీటికిని ఎటువంటి సంబంధము లేదు. భౌతిక విషయముల పైనే దృష్టిని కేంద్రీకరించి జీవించుట ఆధ్యాత్మికతకు అడ్డుగానుండును. "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండనేరడు" అని యేసు చెప్పెను (మత్తయి 6:24ఎ).

**"మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి ..." (2:22బి)**

పౌలు ఇంతకు మునుపు పేర్కొనిన ఆజ్ఞలను అవలంబింపకూడదనుటకు గల రెండవ కారణమును ఈ పదజాలము తెలియజెప్పుచున్నది. ఇటువంటి నియమములు అవశ్యపాలనీయమైనవి కావు ఎందుకనగా అవి మానవుల చేత కల్పింపబడినవి మరియు వాటికి మానవులే మూలాధారమై యున్నారు, దేవుడు కాదు. **మనుష్యుల ఆజ్ఞలు మరియు పద్ధతులు** అను పదజాలము పరిశుద్ధ సత్యవేదములోని ఇతర మాటలను పోలినటువంటిదై యున్నది. మత్తయి 15:9 మరియు మార్కు 7:7లోను యెషయా 29:13లోని ప్రవచనమును దేవుని ఆజ్ఞలకు వారి సొంత ఆజ్ఞలను మరియు సాంప్రదాయములను అదనంగా కలిపిన యూదులకు అన్వయించాడు. దేవుని నియమములకు లోబడుటకు బదులుగా, వారి సొంత సాంప్రదాయములను అనుసరించునట్లు వారు వీటిని అలక్ష్యము చేయుచుండిరని యేసు సెలవిచ్చుచున్నాడు (మార్కు 7:8). ఈ విధంగా, వారు దేవుని ఆజ్ఞలను నిరర్థకము చేయుచుండిరి (మార్కు 7:13).

కొందరు యూదులు వైరాగ్య అభ్యాసములను లేదా అవివాహిత జీవిత విధానమును మరియు ఖచ్చితమైన భోజనపానీయముల నియమములను అనుసరించిన, ఎస్సెనీయుల జీవిత విధానములను పౌలు సూచించుచుండెనని కొందరనుకొనుచున్నారు. ఇది వాస్తవమై యుండవచ్చును, ఏలయనగా ఖచ్చితమైన భోజనపానీయముల నియమములను ఈ రెండు గుంపులవారు వారిని వెంబడించుచుండిన వారిపై బలవంతముగా రుద్దారు; ఏదిఏమైనా, ఈ విషయము కచ్చితముగా ఎవరికిని తెలియదు.

"మనుష్యుల" అని అనువదింపబడిన పదము *anthrōpoi* నకు, "మానవాళి" అని అర్థము. దీనిలో స్త్రీలు మరియు పురుషులు కలిసియున్నారు. *Anēr* అను గ్రీకు పదము, ఒక పురుషున్ని లేక ఒక భర్తను మాత్రమే సూచించుచున్నది, ఇది కొలొస్సీ పత్రికలో రెండు పర్యాయములు మాత్రమే కనబడుచున్నది, అచ్చట అది "భర్తలు"గా అనువదింపబడి యున్నది (3:18, 19). మానవ కల్పిత ఆజ్ఞలు మరియు పద్ధతులు స్త్రీపురుషుల ప్రభావము యొక్క ఫలితమై యున్నవి. క్రైస్తవులు జీవించవలసిన ప్రమాణము సమాజము కాదు. ధర్మశాస్త్రమునిచ్చువాడొక్కడే, యేసే (యాకోబు 4:12), పరలోకమందును భూమి మీదను సమస్త అధికారము కలిగియున్నాడు (మత్తయి 28:18) మరియు ఆయనకు విధేయులగువారికి నిత్య రక్షణను ఇచ్చువాడును ఆయనే (హెబ్రీయులకు 5:9).

పౌలు కొలొస్సయులకు ఇచ్చిన ఆదేశము ఈ రోజుల్లో మనకును వర్తించుచున్నది.

ఆయనను సేవించు విధానముల లోనికి వారు ఎన్నుకొను ఏ విషయమునైనా ప్రవేశపెట్టువారి గూర్చి క్రైస్తవులు అప్రమత్తులై యుండవలెను. తండ్రి "ఆత్మతోను సత్యముతోను" ఆరాధింపబడవలెనని యేసు ఘోషించాడు (యోహాను 4:23, 24). ఆయన వారికి ఏ యే సంగతులను ఆజ్ఞాపించాడో, ఆయన శిష్యులైనవారు సహితము "వాటినన్నిటిని గైకొనునట్లు" వారికి బోధింపవలెనని ఆయన అపొస్తలులకు కూడ పరిచయము చేసాడు (మత్తయి 28:20). అది సంఘము "అపొస్తలుల బోధయందు" కొనసాగినది (అపొస్తలుల కార్యములు 2:42).

క్రైస్తవులు యేసును – ఆయనను మాత్రమే వెంబడింపవలెనని కొలొస్సయులకు 2వ అధ్యాయం నొక్కిచెప్పుచున్నది. బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయనయందే గుప్తములై యున్నవి (3 వచనము). క్రైస్తవులముగా, మనము ఆయనయందు నడుచుకొనవలెను (6 వచనము) మరియు ఆయనయందు కట్టబడుచుండవలెను (7 వచనము); మనము మానవ కల్పిత సాంప్రదాయములను, ఈ లోక నియమములను అనుసరించకూడదు (8 వచనము). మనకు అడ్డములేకుండ ఎత్తివేయబడిన ఆజ్ఞల ప్రకారము జీవించుట విషయములో మనకు ఎవడును తీర్పు తీర్చనీయకూడదు (14, 16 వచనాలు). యేసును హత్తుకొనియుండుటకు బదులుగా, అబద్ధ ఆరాధన చేత మనము మోసపుచ్చబడకుండునట్లు కాపాడుకొనవలెను (18 వచనము), మరియు మానవులు కల్పించిన ఆజ్ఞలను పద్ధతులను అనుసరించకుండునట్లు మనలను మనము ఆపుజేసికొనవలెను (22 వచనాలు).

### "అట్టివి ... జ్ఞానరూపకమైనవని యెంచబడుచున్నవి" (2:23ఎ)

ప్రతిబంధకమైన వివరణలనిచ్చుచు ఈ వాక్యమును పునఃనిర్మించుటకు కొందరు ప్రయత్నించారు; కానీ NASB ఉత్తమమైన అనువాదము నిచ్చుచున్నది.

విశదముగా, ఇది అనంగీకారమైన మానవుల ఆజ్ఞలన్నీ చేరియున్న జాబితాగా పరిగణింపబడవలెనని పౌలు ఉద్దేశించలేదు. **అట్టివి** అను పదమును సంబంధించి, మౌలె సరిగా వ్యాఖ్యానించాడు, "ఎక్కువ ఖచ్చితంగా, పదము భరించబడగలదైనట్లయితే, *పోలిన (అటువంటి) విషయములు* అని చెప్పుకొనవచ్చును; పైన 21 వచనములో ఇయ్యబడిన నిషేధములు, మరియు ఇదే నియమముపై ఆధారపడు ఇతరమైనవన్నియు అని కూడ చెప్పుకొనవచ్చును."[18] పట్టికగా ఇవ్వబడినటువంటి ఇతరమైన ఏ తత్వశాస్త్రములైనను క్రైస్తవుడు అనుసరించవలసినవి కావు. మరొక చోట, పౌలు అనంగీకారమైన శరీర కార్యకలాపముల జాబితా ఇచ్చుచు, జాబితా యింకా సంపూర్తి కాలేదు కానీ ఇతరమైన శరీర కార్యములకు ఒక ప్రమాణముగా ప్రయోగింపబడవచ్చునని భావించాడు గనుక ఆ తరువాత "ఇట్టి వాటిని" అని కూడ చేర్చాడు (గలతీయులకు 5:21).

రూపకమైనవి/రూపకము, మామూలుగా "వాక్యము" అని అనువదింపబడు *logos* అను పదము నుండి అనువదింపబడినది. ఇక్కడ, దాని వాస్తవికతకు తారతమ్యముగా, అది జ్ఞానమునకు ఒక "అభివ్యక్తము," "ప్రాతినిథ్యం," లేక "ఆకారముగా" నున్నదనునది ఒక అభిప్రాయమై యున్నది. ప్రాపంచిక దృష్టికోణములో చూచినట్లయితే, మనుష్యుల చేత రూపొందింపబడిన ఆజ్ఞలు వివేకవంతమైనవై యున్నట్లగుపించవచ్చును, ఏలయనగా ఆధ్యాత్మికతను కలుగుజేయుటకు అవసరమైయున్న ఆత్మనిగ్రహమును అవి సమకూర్చుచున్నవిగా కనిపించును. ఏదిఏమైనా, చెడు విషయములకు దూరముగా

నుండునట్లు ఆత్మత్యాగము (దానంతట) అదే ప్రోత్సాహకములను సమకూర్చదు, సరికదా పరిశుద్ధత అభివృద్ధియగునను హామీ కూడా ఇవ్వదు. ఒకడు తప్పుచేయకుండా తనను తాను నిగ్రహించుకొనుచున్నాడనునది వాస్తవమై యుండవచ్చును, అయితే అతడు నిర్మాణాత్మకముగాను, సరైన రీతిలోను జీవించు విషయములలో జోక్యము చేసికొననివాడై యుండునని ఇది అర్థమీయవలసిన అవసరం లేదు. వాడు దొంగతనం చేయకపోవచ్చును, అబద్ధమాడకపోవచ్చును, వ్యభిచరించకపోవచ్చును, లేదా నరహత్య చేయకపోవచ్చును – కానీ వాడు అతని పొరుగువానిని ఆపదలలో, వాని అవసరములలో ఆదుకొంటాడని గాని, దేవునితో సన్నిహిత సంబంధమును అభివృద్ధి చేసికొంటాడనిగాని దీని అర్థము కాదు. దైవభక్తిని అభివృద్ధి చేసికొనుటకు, శారీరక ప్రవర్తనను నియంత్రించు అనేక నియమములను అధిగమించినది అవసరమై యున్నది.

నియమ నిబంధనలు సమాజమును నియంత్రించగలిగినట్లయితే, రక్షక భటుల దళము మరియు సామాజిక ఒత్తిడి అవసరమే కావు. అప్పుడు సమాజమునకు హానికరమైనదై యుండుటకు సాధ్యమగు ప్రతి పరిస్థితికి సరిపడు నియమములు మాత్రమే ఆ సమాజమునకు అవసరమై యుండును; అప్పుడు ఎటువంటి నేరములైనను చేయబడవు. నియమములు ముఖ్యమే, కానీ సమాజములో ఆత్మనిగ్రహమును, ప్రశాంతతను, మరియు సామరస్యమును కలుగజేయుటకు నియమములను మించినది అవసరమై యున్నది.

### "స్వేచ్ఛారాధన విషయములోను, వినయ విషయములోను దేహశిక్ష విషయములోను …" (2:23బి)

స్వయం–విధించుకొను మూడు మానవ అభ్యాసములను పౌలు పేర్కొన్నాడు: (1) స్వేచ్ఛారాధన, (2) వినయము, మరియు (3) తీవ్రమైన దేహ శిక్ష. "స్వేచ్ఛారాధన"కు గల గ్రీకు పదము (*ethelothrēskia*) TEVలో "దేవదూతల ఆరాధన" యని అనువదింపబడినది; స్క్వైజర్ సలహా ఇచ్చే అనువాదము కూడ ఇదే.[19] ఇది 18 వచనములో పేర్కొనబడిన, దేవదూతల ఆరాధన గూర్చిన ఒక ఉల్లేఖనమని కొందరనుకొనుచున్నారు. ఈ మాట యొక్క మూలమేమిటో తెలియదు, ఈ పదమును పౌలు ప్రయోగింపక మునుపటి సాహిత్యములో ఇది మాత్రమే కనబడుచున్నది కాబట్టి, దాని అర్థమును నిర్ధరించుటకు ఇతర లిఖిత పత్రములలో గల దాని వాడకము తప్పక గుర్తింపబడవలెను. ఇది "మతము" అని అనువదింపబడిన పదం (యాకోబు 1:26, 27). ఒక నామవాచకము *thrēskeia* కలిసియున్న ఒక సంయుక్త పదమై యున్నది. ఈ పదము "ఆరాధన"కు అన్వయింపబడినప్పుడు, *ethelothrēskia* అనునది ఆధ్యాత్మిక ఆశీర్వాదములను ఆర్జించు మానవీయ యోగ్యత గల మతసంబంధమైన సేవలు అని అర్థమిచ్చును, ఇది మనఃపూర్వకమైన భక్తితో వినయముగల మనస్సు కలిగి చేయబడు సేవకు వ్యత్యాసముగా నున్నది.

రెండు వాక్యభాగములలోని దాని అర్థములో ఆత్మత్యాగముతో పాటుగా కఠినంగా ఉపవాసముండుట కలుపబడి యుండవచ్చును. ఓబ్రయెన్ ఇలా చెప్పుచున్నాడు, "ఇటువంటి వైరాగ్య అభ్యాసముల 'వినమ్రతను ప్రదర్శించు విశిష్టమైన పద్ధతి'యై యుండినవి గనుక పరలోక మర్మములకు సంబంధించిన దర్శనములు పొందుకొనుటకు కార్యసార్థకమైనవని పరిగణింపబడినవి."[20] ఒకడు తనను తాను అత్యధికంగా హీనపరుచుకొనుచున్నాడని వాని

దేహము ద్వారా ప్రదర్శించువాడు అత్యంత దైవభక్తిగలవాడై యున్నాడని బహుశా కొందరు నమ్మియుందురు.

దేహముతో "తీవ్రముగా" వ్యవహరించుట (*apheidia*, అక్షరాలా "కొంచెమైనను విడువకుండ" దేహమును ఉపయోగించుట) కూడ బైరాగుల చేత బహు గొప్పగా సిఫారను చేయబడినది. మతసంబంధమైన మనఃపూర్వకత మరియు అంకితభావము కఠినమైన శారీరక క్రమశిక్షణను అభ్యసించుట ద్వారా పొందువచ్చునని వారు ఊహించుకొన్నారు. దేహము ఆత్మకు ఒక చెరసాలయై యున్నదనియు, అది దాని దురవస్థలతో భరింపబడవలసిన భారమై యున్నదనియు ఎంచబడినది. ఆత్మ మరియు దేహము ఒకదానితో మరొక దానికి పొంతన కుదరనివై యున్నవని భావింపబడివవి. శరీరముతో తీవ్రముగా వ్యవహరించుచు, తత్ఫలితంగా దేహమును బలహీనపరచు కోరికల నుండి ఆత్మకు స్వేచ్ఛను సంపాదించుట ద్వారానే పరిశుద్ధత లభిస్తుందని అనుకొనబడినది. "వివాహము నిషేధించుచు, ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పెడి" వారి గూర్చి పౌలు తిమోతికి వ్రాసిన ఉత్తరములో ప్రస్తావించాడు (1 తిమోతి 4:3).

వారి దేహములను కోసికొనుట వలన బయలు దేవత మనస్సు ఆకర్షింపబడుననియు, గనుక నిస్సహాయులై యుండి వారు సహాయము కొరకు వేడుకొనుచుండగా ఆ దేవత ప్రతిస్పందించుననియు బయలు దేవతను పూజించుచుండిన విగ్రహారాధికులు తలంచారు (1 రాజులు 18:26-28). ఈ రోజుల్లో ప్రబలియున్న కొన్ని మతములలో, దేహమును రిక్తము చేసికొనుచు బలులర్పించుట దైవభక్తిని, దీవెనలను, మరియు దేవుని దృష్టిలో మంచి స్థాపమును సంపాదించుకొనుటకు సరిపడు సాధనోపాయములై యున్నవని ఎంచబడుచున్నది.

దేహము విషయంలో కఠినమైన నిర్బంధ విధానములను అభ్యసించుచుండినవారు బహుశా అదనపు కోరికలను పాటించుట ద్వారా దేవుని అనుగ్రహమును మరియు యోగ్యతను సంపాదించుకొనవచ్చునను వైఖరిని కలుగజేసికొని యుందురు. పరమ పవిత్రతను కలుగజేయుటకు బదులుగా, ఇటువంటి ధోరణి అతిశయాహంకారము మరియు గర్వమును పుట్టించినది. మానవుల ఆలోచనల ప్రకారము నడుచుకొనుట ద్వారా, ఈ నియమనిబంధనలు పాటించుటలో అత్యంత విజయవంతమైనవాడు "నీ/మీ కంటే నేనే ఎక్కువ పరిశుద్ధుడను" అను వైఖరిని సులభంగా కలుగజేసికొనగలడు.

## "అట్టివి శరీరేచ్ఛా నిగ్రహ విషయములో ఏమాత్రమును ఎన్నిక చేయదగినవి కావు" (2:23సి)

పండితులు ఈ పదజాలమును ముప్విధములుగా అర్థం చేసికొనుచున్నారు:

(1) *ఆ నియమములకు విలువేమియును లేదు, అవి శరీరేచ్ఛల విషయంలో మాత్రమే ప్రయోజనకరంగా ఉన్నవి.* **దేహశిక్ష విషయములు**, శారీరక సంతృప్తిని సంపాదించుకొనుటకు చేయబడుచున్న ప్రయత్నమును సూచించుచున్నదను భావముపై ఈ అనువాదము దాని దృష్టినుంచుచున్నది. ఈ ఆలోచన ప్రకారము, వాటిని అనుసరించుచుండినవారు శరీరేచ్ఛల ద్వారా పొందుకొనవలెనని వెదుకుచుండిన ఆనందానుభూతిని కలుగజేయుటకు ఈ నియమములు సమర్థవంతమైనవి కావని పౌలు భావించాడు.

(2) *ఈ నియమములను అనుసరించుట వలన శారీరక సంతృప్తి కలుగును గనుక*

*వాటిని అభ్యసించువారిని అవి మరి ఎక్కువ ఆధ్యాత్మికత గలవారిగా చేయవు.* Pros ("వ్యతిరేకముగా") అను పదమునకు "కు" (ఆంగ్లములో "టు") అను దాని అతి తరుచైన అర్థమును ఇవ్వగలుగుటకు ఈ దృక్పథము పరిగణలోనికి తీసికొనబడుచున్నది. ఓబ్రయెన్ ఇలా వివరించుచున్నాడు,

> వారి సమస్త ప్రయాసముల *pros* లక్ష్యము మరియు ఆశయము – ఖచ్చితమైన నిబంధనలను పాటించుట, లోకనాథులను మరియు అధికారులను పూజించుచు వారిని గౌరవించుట – తృప్తినొందుటయై యుండినది. కానీ సంతృప్తిచెందినదంతా కూడా "శరీరమే" (*tēs sarkos*). వారి శక్తిగల మతసంబంధమైన పాట్లు శరీరమును వాటి స్వాధీనములో ఉంచుకొనలేకపోయినవి. అవి అందుకు సంపూర్తిగా వ్యతిరేకమైనదై యుండినది. మనుష్యుల చేత కల్పింపబడిన ఈ నిబంధనలు వాస్తవమునకు శారీరకమైన పాశవిక ప్రవృత్తులకు దోహదము చేసినవి.[21]

ఈ దృష్టికోణమునకు మద్దతు పలుకుటకును *pros* ను "కు"గా భాషాంతరీకరించుటకును, KJVలో ఉన్నట్లుగా: "శరీరమునకు సంతృప్తి కలుగు ఏదైన గొప్పతనమును బట్టి కాదు" అని ఈ పదజాలమును అనువదింపవచ్చును. RSVలో, "దేహశిక్ష విషయములు అదుపు చేయబడుటలో విలువలేదు" అని ఉన్నప్పటికిని, అధస్సూచికలో "శరీరము అనుభవించుటకు మాత్రమే అవి ప్రయోజనకరముగా ఉంటున్నప్పటికిని, అవి విలువలేనివై యున్నవి" అని పేర్కొనబడి యున్నది. పౌలు భావము ఇదే అయియుండవచ్చును.

(3) *శరీరేచ్ఛలను నియంత్రించుటకు ఈ నిబంధనలు విలువలేనివైయున్నవి.* దేహముతో తీవ్రముగా వ్యవహరించవలెనని మానవులు కల్పించిన నియమములు కోరును, కానీ అవి శారీరక అతిలాలసత్వ అనుభూతులను నిరోధించవు. మానవులు కల్పించిన ఆజ్ఞలు, స్వయంకల్పిత మతము, స్వయంత్యాగము, మరియు దేహముతో తీవ్రముగా వ్యవహరించుట, శరీర సంబంధమైన అతిలాలసత్వములను ప్రతిబంధించుటకు సహాయకరమేమీ కావని బహుశా పౌలు భావించియుండవచ్చును, ఇటీవల అనేక అనువాదములు తెలియజెప్పుచున్నట్లుగా, NASB ఇదే అర్థమును సూచించుచున్నది.

తొలి వివరణము తృణీకరింపబడవలసి యున్నది ఎందుకనగా దానికి ముందుగా నున్న ఉపవాక్యములోని "దేహముతో కఠినముగా వ్యవహరించుట" అనునది శారీరక సంతృప్తికి అరుదుగా మూలాధారమై యుండగలదు. పౌలు, దేహమునే సూచించుండుట లేదు, కానీ శరీర సంబంధమైన ఇచ్ఛలను – మానవాళి యొక్క నీచమైనమైన ఆలోచనల నుండి కలుగు కోరికలను – ప్రస్తావించుచుండెను. కొన్ని విధాల్లో రెండవ వివరణము సంతోషం కలిగించేదై యుండగా, అది పౌలు అర్థమై యుండనవసరము లేదు. ఈ సందర్భమునకు మూడవ వివరణము ఉత్తమంగా సరిపడుచున్నట్లున్నది.

క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే వాడబడిన *plēsmonē* ("అతిలాలసత్వము"/"విచ్చలవిడిగా అనుభవించుట") అను పదము, LXXలో 28 వర్యాయములు కనిపించును. "ఇష్టసిద్ధి" లేక "సంతృప్తి" అను భావములో "సంపూర్ణత" దాని అర్థము. ఇంకా లాలసత్వమును మితిమీరి అనుభవించుట యను సందర్భములో, పూర్తిగా జోక్యము కలుగజేసికొనుట అని కూడ అర్థమిచ్చును.

20బి వచనములో పేర్కొనబడిన ఆజ్ఞలు శరీరేచ్ఛలను నిరోధించలేకపోతున్నాయి.

శరీరేచ్ఛలను నియంత్రించుటకైన సామర్థ్యము స్వయంకల్పిత మతము, ఆత్మవైరాగ్యము, లేక దేహముతో తీవ్రముగా వ్యవహరించుట ద్వారా కలుగదని పౌలు ఉపదేశించుచుండెను. కఠినమైన విధానములో దేహమునకు శిక్ష విధించుకొనుట లేదా శరీరేచ్ఛల వశమగుట ద్వారా పరిశుద్ధత, నిర్మలత్వము, మరియు దేవునితో సన్నిహితమును సంపాదించుకొనలేము.

దేహ సంబంధమైన క్రమశిక్షణ ఆశించినంత ప్రయోజనకరమైనదై యుండదు, కానీ దైవభక్తి అన్ని విధాలా ప్రయోజనకరమైనదే (1 తిమోతి 4:8). ఆత్మ ఫలము వలన దైవభక్తిగల జీవితము కలుగును (గలతీయులకు 5:22, 23), తద్వారా క్రైస్తవుడు బలమును (ఎఫెసీయులకు 3:16) మరియు లోకమును జయించుటకు అవసరమైన శక్తినిపొందును (1 యోహాను 4:4). దేవుని ప్రజలు వారి శరీరేచ్ఛలను నియంత్రించుకొనుటకు కొన్ని నియమములను మించినది అవసరమై యున్నది. "ఏలయనగా మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల, చావవలసిన వారై యుందురు గాని ఆత్మ చేత శారీర క్రియలను చంపిన యెడల, జీవించెదరు" (రోమీయులకు 8:13).

క్రైస్తవులు అక్షరము యొక్క ప్రాచీన స్వభావముతో కాదు (రోమీయులకు 2:29; 7:6; 2 కొరింథీయులకు 3:6). ఆత్మ (లేక "పరిశుద్ధాత్మ") యొక్క నూతనత్వముతో సేవించుదురు. శరీరేచ్ఛలను నియంత్రిచుటకు ధర్మశాస్త్రము, దాని నియమములతో కూడ, చాలినదై యుండలేదు (రోమీయులకు 8:3). విశేషంగా, అది శరీరేచ్ఛలను పురికొల్పుటకే ఉన్ముఖియై యుండినది (రోమీయులకు 7:8). శరీరేచ్ఛలపై వారి మనస్సులను నిలిపియుంచువారు వారి శరీరేచ్ఛలను నియంత్రించుకొనలేక పోతున్నారు (రోమీయులకు 8:7). మార్పు నొందకయు, పరిశుద్ధాత్మ చేత ప్రభావితము చేయబడకయు నున్న మనస్సులను నియంత్రించుటకు మనుష్యులు కల్పించిన నియమములు చాలవు. ఆత్మను ఆకలితో అలమటింపజేయుట గాక, ఆత్మను ఆధ్యాత్మికమైన విషయములతో పోషించుకొనుట వలన ఆధ్యాత్మిక అభివృద్ధి కలుగుచుండును (1 పేతురు 2:2).

శరీరము దుర్వినియోగము చేయబడుచు దానికి నిత్యావసరమైనవి లేకుండుట పరిశుద్ధతకు మూలము కాదు; ఇవి దైవభక్తిని పెంపొందించుకొనుటకైన మార్గములు కావు. తాత్కాలికముగా సమాజమునకు ఎడముగా నుండుట వలన కలుగు ప్రయోజనము వలనే, ఉపవాసము ఒక ఉద్దేశమునకు ప్రయోజనకరమైనదై యుండవచ్చును. ఒకడు వాని జీవితములో నుండి చెడును తొలగించుకొనుటకు చేయబడు ప్రయత్నము ముఖ్యమే, కానీ జీవితమును ఆధ్యాత్మికమైన అంశములతో నింపుకొనుట అంతకన్నా ముఖ్యము. ఏ ఒక్కరి జీవితమైనను శూన్యమైనదై యుండజాలదు. జీవితమును యేసుతో నింపుకొనుట ద్వారా జీవితములో నుండి చెడును తొలగించుకొనవచ్చును.

ధర్మశాస్త్రము మరియు పాప దోష పరిహారమునుండి యేసు కొలొస్సయులకు విడుదల కలుగజేసాడు. వారు బాప్తిస్మములో ఆయనతో కూడ మృతిచెందుట ద్వారా సమస్త విధములైన మతసంబంధమైన మతసంబంధ శాసనములకును, లోకము యొక్క తత్వశాస్త్రములకును చచ్చినవారై యుండిరి. వారు విడుదల చేయబడిన విషయములన్నిటి వైపు వారు పునః వెనుదిరగకూడదని పౌలు ఆశించాడు. వారు వెనుదిరిగినట్లయితే, వారి జీవితములలో యేసుకు స్థానము లేదనే అర్థము.

వారి సొంత నియమములు మరియు మానవ హేతువాదముపై వారి జీవితములను

కట్టుకొనువారు తమ్మునుతామే భ్రమింపజేసికొనుచు గర్వముతో నింపబడుచున్నారు. కొలొస్సయులు లోకము యొక్క మూల పాఠములను మాత్రమే గాక, దుర్నీతిని మరియు దైవభక్తిలేని లక్షణములను విస్మరింపవలసినవారై యుండిరి. ఈ లోక విషయములను విసర్జించి, యేసు స్వభావమునందు కనుగొనబడు గుణలక్షణములను ఆకళింపు చేసుకొనుట ద్వారా, యేసునందు కనుగొనబడు ఉన్నతమైన జీవన మార్గములో నడువవలెనని పౌలు చేయుచున్న మందలింపులను మనము మూడవ అధ్యాయములో చూడగలము. ఆయనొక్కడే క్రైస్తవుని ఇహలోకములో సమృద్ధియైన జీవితమునకు మూలాధారమును, రాబోవు జీవితములో పరలోక నివాసము కొరకైన నిరీక్షణయునై యున్నాడు.

## అదనపు అధ్యయనము కొరకు

**"ఆరాధన"**

"ఆరాధన"గా నానావిధ గ్రీకు పదములు అనువదింపబడినవి:

1. *thrēskeia* – మత సంబంధమైన పాటింపు (యాకోబు 1:26, 27).
2. *proskuneō* – "అత్యంత శ్రద్ధాభక్తిని కనుపర్చుచు, ఆరాధనలో సాగిలపడుట" (మత్తయి 4:10; లూకా 4:8).
3. *latreuō* – "సేవించుట" (మత్తయి 4:10; లూకా 4:8).
4. *eusebeō* – "గంభీరమైన శ్రద్ధాభక్తిని మరియు మర్యాదను కనుపర్చుట" (అపొస్తలుల కార్యములు 17:23).
5. *therapeuō* – "సేవించుట ఒక రాజుకు చూపించవలసిన గౌరవమును చూపించుట" (అపొస్తలుల కార్యములు 17:25). అత్యధికముగా, క్రొత్త నిబంధనలో, ఈ మాటకు "స్వస్థపర్చుట, యథాపూర్వస్థితికి తెచ్చుట" యని అర్థము (మత్తయి 4:24; 8:7).
6. *sebazomai* – "ఆరాధన" (రోమీయులకు 1:25, క్రొత్త నిబంధనలో ఇక్కడ మాత్రమే).
7. *sebō* – "ఆరాధనలోని ఆచారక్రమమైన విధులు" (మత్తయి 15:9; అపొస్తలుల కార్యములు 18:13).

పైన పేర్కొనబడిన గ్రీకు పదములలో, *proskuneō* ఆంగ్ల పదము "వర్షిప్" (ఆరాధన/ఆరాధించు) అను పదమునకు అత్యంత సమీపముగా నున్నది, "... వైపునకు/దిశగా చుంబించుట" అనునది దీని అక్షరార్థమై యున్నది. ఒక ఉన్నతమైన వానికి ఉపమానము చేయు సందర్భములో విధేయతతో వంగి ప్రమాణము చేయుట అను సందర్భార్థమును సూచించుచున్నది (యోహాను 4:24). *Latreuō*, ఆరాధనను మించిన ఒక విస్తృతమైన అర్థము నిచ్చుచు, విధేయతతో వంగి నమస్కరించుటకు పరిమితమై యుండుట లేదు. అది దేవత్వము యెడల అనగా, దేవుడు (లూకా 1:74) లేదా దేవుడు గాక మరేదైనను (అపొస్తలుల కార్యములు 7:42; రోమీయులకు 1:25), లేక మొత్తం మీద సేవ యెడల (హెబ్రీయులకు 8:5; 13:10) కనుపర్చబడు ఏ సేవనైనను సూచింపవచ్చును.

క్రైస్తవులు చేయుచుండు ప్రతీ విషయము "ఆరాధన"గా ఎంచబడజాలదు, ఏలయనగా ప్రతి చర్య దేవుని యెడల కనుపర్చబడు వల్లమాలిన అభిమానముతో కూడిన ఉపాసనమును కనుపర్చు ఒక అభివ్యక్తము కాదు. *Proskuneō* అంతా "ఆత్మతోను సత్యముతోను" చేయబడవలెను (యోహాను 4:23, 24); కాబట్టి, అది దేవుడు బయలుపర్చిన అభీష్ట పరిమాణములకు పరిమితమైనదై యున్నది. *Latreuō* క్రైస్తవులకు వర్తింపబడినప్పుడు, యేసుకు చేయబడుచున్న సేవగా చేయబడు సజీవమైన ఏ కార్యకలాపమైనను దేవునికి చేయబడు ఆరాధనయై యుండదు. ఒక క్రైస్తవుడు వాని శరీరము మరియు దాని పనుల పట్ల తగు శ్రద్ధ వహించుట ద్వారా దేవుని (*latreuō*) సేవించవచ్చును. మనము ఇటువంటి సేవలు చేయవలెనని దేవుడు కోరుచున్నాడు, కానీ వాటిని దేవుని ఆరాధనలోనికి రాకూడదు. సరియైనది ఏ చర్యయైనను ఆయనకు సేవగా చేయబడవచ్చును; ఏదిఏమైనా, అది ఆరాధనలో ఉపయోగింపబడవలెనని యేసు బయలుపర్చిన ప్రమాణములకు వెలుపల ఉన్నదైనట్లతే, అది దేవుని ఆరాధన కొరకు సముచితమైనది కాదు.

## అన్వయము

**శిరస్సును హత్తుకొని యుండుట**

మనము నిర్మింపబడుటకు యేసే పునాదియై యున్నాడని సెలవిచ్చిన తరువాత (1 కొరింథీయులకు 3:10), సమస్తమునకు ఆదిసంభూతుడై యున్నవాడు, సమస్తమును సృజించినవాడు, సమస్తమునకు పైనున్నవాడునైన, యేసులో నుండి తొలగిపోకూడదని హెచ్చరికలు చేయుటకు పౌలు మొదలు పెట్టాడు. దీనికి ముందటి విభాగములలో సమ్మతింపజేసాడు; వాదోపవాదములు (2:4), తత్వశాస్త్రము, నిరర్థకమైన వంచన, లేక ఈ లోకము యొక్క మూల పాఠములు (2:8). మొ॥ వాటి ద్వారా ఇతరులు వారిని దారితప్పించకుండునట్లు తగు విధంగా అప్రమత్తులై యుండవలెనని పౌలు కొలొస్సయులను హెచ్చరించాడు. 2:16–23లో, ఆయన యూదీయ అలవాట్లు (2:16), అతి వినయము (2:18, 23), దేవదూతారాధన (2:18), శిరస్సునే హత్తుకొనియుండుటకు విఫలమగుట (2:19), ఈ లోక ఆజ్ఞలు (2:20), మరియు స్వయంకల్పిత మతమునకు (2:23) విరోధముగా కూడ వారిని హెచ్చరించాడు.

*యూదీయ అభ్యాసములు.* ధర్మశాస్త్రములోని ఆజ్ఞలు సిలువకు కొట్టివేయబడినవి (2:14), గనుక ఇప్పుడు క్రైస్తవులు ధర్మశాస్త్రము క్రింద లేరు (గలతీయులకు 5:1). ఈ వాస్తవము రోమీయులకు, గలతీయులకు, మరియు హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలలో అత్యంత క్షుణంగా విశదీకరింపబడినది. రోమా పత్రికలో, ధర్మశాస్త్రము గూర్చి పౌలు ఇలా బోధించాడు:

1. ధర్మశాస్త్రమును బట్టి ఏ శరీరియు నీతిమంతుడుగా తీర్చబడడు (3:20).
2. ధర్మశాస్త్రము దేవుని నీతిని సమకూర్చదు (3:21).
3. విశ్వాసమును బట్టి నీతిమంతులముగా చేయబడుట ద్వారానే మనము వారసులమౌదుము (4:13).

4. ప్రజలు ధర్మశాస్త్రమును బట్టి వారసులు కారు (4:14).
5. ధర్మశాస్త్రము ఉగ్రత పాలుజేయును (4:15).
6. మనము ధర్మశాస్త్రమునకు మృతిచెందియున్నాము (7:4).
7. మనము ధర్మశాస్త్రము నుండి విడుదల నొందియున్నాము (7:6).
8. ధర్మశాస్త్రమునకు క్రీస్తు ముగింపుపై యున్నాడు (10:4).

గలతీయులకు వ్రాసిన పత్రికలో, ధర్మశాస్త్రము చేత నీతిమంతులుగా తీర్చబడవలెనని కొందరు వెదకుట గూర్చి పౌలు ఆందోళన చెందినవాడై యుండెను (గలతీయులకు 1:6, 7). ఇదే పత్రికలో ఆయన ఈ క్రింది విషయములను నేర్పించుచున్నాడు:

1. ఒకడు ధర్మశాస్త్రము చేత నీతిమంతుడని తీర్చబడడు (2:16).
2. ఆయన, పౌలు, ధర్మశాస్త్రమునకు మృతిచెందియున్నాడు (2:19).
3. నీతి ధర్మశాస్త్ర మూలమున కలిగినట్లయితే, క్రీస్తు మరణించినది నిరర్థకమే (2:21).
4. ధర్మశాస్త్రము క్రింద ఉన్నవారు ఒక శాపము క్రింద ఉన్నారు (3:10).
5. క్రీస్తు వచ్చునంత వరకు ధర్మశాస్త్రము అమలుచేయబడుచుండినది (3:19బి).
6. ఇప్పుడు విశ్వాసము వెళ్ళడాయెను గనుక, మనము బాలశిక్షకుని క్రింద, ధర్మశాస్త్రము క్రింద ఉండము (3:25).
7. మనము ధర్మశాస్త్రమునకు ప్రతినిధియై యున్న దాసి పిల్లలము కాము (4:31).

యేసుతో సంబంధము కలిగియున్న విషయములు మొదటి నిబంధనలోని విషయముల కంటె ఉన్నతమైనవని చూపించుట హెబ్రీ పత్రిక ఉద్దేశమై యున్నది, అనగా, దేవదూతల ద్వారా ఇవ్వబడిన ధర్మశాస్త్రము (1:4; 2:2); మోషే, ధర్మశాస్త్రము ఇయ్యబడినవాడు (3:3, 4); ధర్మశాస్త్రముల నియమము ప్రకారము నియమింపబడిన యాజకులు (7:11, 12); నిబంధన మరియు ధర్మశాస్త్రములోని వాగ్దానములు (7:22; 8:6); మరియు గుడారము (9:11). యేసు మరి శ్రేష్ఠమైన దానిని తెచ్చినందువలన, మోషే ధర్మశాస్త్రము సమాప్తమయ్యింది.

1. ధర్మశాస్త్రము మార్చబడింది (7:12).
2. ధర్మశాస్త్రము పక్కనపెట్టబడినది (7:18, 19).
3. ధర్మశాస్త్ర నిబంధన వ్యవహారదూరమయ్యింది (8:13).
4. రెండవ నిబంధనను స్థిరపరచునట్లు యేసు మొదటి నిబంధనను ఎత్తివేసాడు (10:9).

ధర్మశాస్త్రము కొట్టివేయబడి, మార్గములో అడ్డము లేకుండ ఎత్తివేయబడి, సిలువకు కొట్టివేయబడినందు వలన, మనము ధర్మశాస్త్రములోని ఆజ్ఞలను పాటించనట్లయితే, ఇతురులెవరును మనకు తీర్పు తీర్చకుండునట్లు లేదా మనలను ఖండించకుండునట్లు

మనము తగు జాగ్రత్త వహించవలసిన యున్నది (కొలొస్సయులకు 2:14–16). ఈ ఆజ్ఞలు కేవలము క్రీస్తు ఉపదేశములలో గల వాస్తముల యొక్క ఛాయయై యుండినవి (2:17; హెబ్రీయులకు 10:1).

*మోసపోకుండా జాగ్రత్త వహించుడి.* లోకము యొక్క మతసంబంధ వింతైన అభ్యాసములు క్రైస్తవుల ఉపదేశములను ప్రభావితము చేసినవి. అవి యేసు కోరుకున్న యథార్ధమైన సత్యముల నుండి ప్రజలను దూరము చేయుచున్నవి. వాటిలో సన్యాస మతముల చేత బలవంతముగా రుద్దబడిన ఆత్మ త్యాగము మరియు ఆత్మహీనత అభ్యాసములు కలిసియున్నవి. వాటి విలువను నాశనముచేయు గౌరవమర్యాదలు దేవదూతలకు చూపింపబడినవి. మొరొని అను దేవదూత అతనికి కనబడినదని జోసెఫ్ స్మిత్ స్వాధికారంతో చెప్పుకొనుచున్నట్లు, కొందరైతే దేవదూతలు వారికి కనబడి సందేశములందజేసారని స్వాధికారముతో చెప్పారు. కథోలిక్కు సంఘము మరియు ఇతరులు సహితము చెప్పుకొన్నట్లు వీటిలో దర్శనములు కూడ కలవు.

అధికారపూర్వకమైనవని చెప్పుకొనబడు ఇటువంటి ఆడంబర మాటల ప్రవాహంలో, ముఖ్యముగా ఇవ్విధముగా చెప్పుకొనువారి బోధలు పరిశుద్ధ బైబిలు ప్రబోధములను స్పష్టముగా నిరాకరించినప్పుడు, మనము కొట్టుకొనిపోకూడదు. మరొక సువార్తను ఉపదేశించువారు, వారు అపొస్తలులైనా, దేవదూతలైనా, లేక మరెవరైనా, శాపగ్రస్తులౌదురు (గలతీయులకు 1:8, 9).

*శిరస్సు హత్తుకొనియుండక పోవుట.* క్రొత్త నిబంధనలోని నానావిధ వాక్యభాగములలో, శిరస్సు యేసే అని ఘోషింపబడినది: ఆయన పురుషునికి (1 కొరింథీయులకు 11:3), సంఘమునకు (ఎఫెసీయులకు 1:22; 5:23), శరీరమునకు (కొలొస్సయులకు 1:18), మరియు సమస్త పరిపాలన మరియు అధికారమునకు (కొలొస్సయులకు 2:10) శిరస్సై యున్నాడు. మరొక చోట, ఆయన శిరస్సైయున్నాడని సామాన్యముగా చెప్పబడినది (ఎఫెసీయులకు 4:15; కొలొస్సయులకు 2:19).

యేసు, ఆయన యొక్క ఆధ్యాత్మిక శరీరము, సంఘమునకు శిరస్సై యున్నాడు. మనము ఆయనను హత్తుకొని యున్నంత వరకు, మనము దగా చేయబడము. మనము యేసు క్రీస్తు బోధించిన సత్యము నుండి తొలగిపోయి మనుష్యుల బోధలను హత్తుకొన్నట్లయితే, మనము అనేక విడ్డూరమైన ఉపదేశములు మరియు ఆచరణల వైపుగా కొట్టుకొనిపోబడవచ్చును.

మనము యేసునే హత్తుకొనియుండవలసిన బాధ్యత మనపై ఉన్నది. ఆయన మనలను ఎన్నడును విడువడు మరియు ఎన్నడును ఎడబాయడు, కానీ మనము ఆయన ఆజ్ఞలను అనుసరించునంత వరకు ఆయన మనలను ప్రేమించుచునే యుండును (యోహాను 15:9, 10). మనము యేసును హత్తుకొని యున్నంత వరకు యేసు మనలను హత్తుకొని యుండును.

యేసు మంచి కాపరి (యోహాను 10:11; 1 పేతురు 5:4). మనము ఆయన మేపుచున్న గొఱ్ఱెలమైనట్లయితే, మనము ఆయన స్వరము వింటూ ఆయననే వెంబడించుచుందుము. మనము అపరిచితుల వెంబడి అసలే వెళ్లము (యోహాను 10:2–5). ఆయనను వెంబడించుట వలన, మనమెన్నటికిని ప్రక్కదారి పట్టము మనము వెంబడించుటకు మనకు ఒకే ఒక కాపరి ఉన్నాడు. మరియు మనము చేరియుండవలసిన మందయు ఒక్కటే (యోహాను 10:16).

ఒక విధంగా, కాపరి గొఱ్ఱెలకు శిరస్సై యున్నాడు. కాపరి వాటికి ముందుగా నడుచుచు

వాటిని నడిపించవలెనని గొఱ్ఱెలు కాపరి వైపు చూచును. ఆయనే వాటికి నాయకుడు, శిరస్సు, గనుక అవి ఆయన స్వరమును గుర్తుపట్టుచు ఆయన వెంబడి వెళ్లును. యేసు తన గొఱ్ఱెలను నడిపించు తీరు ఇదే (యోహాను 10:27).

యేసు సంఘమునకు శిరస్సైయున్నాడని మనము ఆయనను గౌరవించవలసి యున్నది. సంఘమునకు ఇహలోక శిరస్సు లేదు, పరలోక శిరస్సు మాత్రమే ఉన్నాడు. సంఘమునకు శిరస్సై యుండవలెనని వెదకువాడు ఎవడైనను లేదా మనుష్యుల ఏ గుంపైనను యేసుతో, ఒకే ఒక కాపరియు సంఘమునకు శిరస్సైయున్నవానితో పోటీ పడుచున్నాడు. ఆయన మన ఆత్మకు శిరస్సైయున్నవాని వలె మనము ఆయనను హత్తుకొని యుండి ఆయన నోట నుండి వెలువడని ఉపదేశములను అనుసరించకూడదు.

*లోకము యొక్క మూలపాఠములు.* బాప్తిస్మములో మనము క్రీస్తుతో కూడ లోకము యొక్క మూలపాఠములకు చావవలసినవారమై యున్నాము, అవి యేసు నియమించని నిర్బంధములై యున్నవి. మతములలో రెండు వెవ్వేరు పరమావధులున్నాయి: దేవుడు చేయని శాసనములను చేసికొనుట మరియు దేవుడు చేసిన శాసనములను ప్రక్కన బెట్టుట. ఈ రెండు కూడ తప్పే. మనుష్యులు కల్పించిన నియమములకు వ్యతిరేకముగా పౌలు కొలొస్సయులకు 2:16–23లో హెచ్చరించాడు.

మనము లోకము యొక్క మూలపాఠములను కాదు, కానీ యేసు ఉపదేశములనే అనుసరించుటకు బద్ధులమై యున్నాము (మత్తయి 28:20), మనము దేవునితో సన్నిహిత సంబంధమును పెంపొందించుకొనునట్లు లౌకిక మూలపాఠములు మనకు సహాయము చేయునవిగా న్యాయసమ్మతమైనవై యున్నట్లగుపించవచ్చును, కానీ అట్లు చేయుటకు వాటికెటువంటి విలువ లేదు. మతసంబంధైన ఆచరణలు మనకు ఇంపైనవిగా సొంపైనవిగా ఉన్నట్లుగాను మనము ఉపయోగించుటకు జ్ఞానయుక్తమైనవై యున్నట్లు తోచినంత మాత్రాన, అవి దేవుని జ్ఞానమును ఆధారంచేసికొనినవై యున్నవని అర్థంకాదు.

*స్వయం కల్పిత మతము.* ఉపవాసముండుట, అవివాహితులుగానే నిలిచిపోవుట, వివాహితులైనవారు లైంగిక సంబంధములకు దూరముగానుండుట, దేహమును క్షీణింపజేసికొనుట, మరియు ఆత్మహీనతను కలుగజేయు శారీరక నిగ్రహముల ద్వారా నీతి కలుగునని కొన్ని మతములు బోధించుచున్నవి. వీటిలో ఏ ఒక్కటైనను దానంతట అదే దైవభక్తిని కలుగజేయజాలదు.

మనము మతసంబంధమైన సకల ఆచరణములను యేసు ప్రబోధములతో అంచనా కట్టవలసి యున్నది. సమస్త విషయములలో మనము క్రీస్తునే హత్తుకొని యుండి యూదీయ ఆచారములు, మానవ కల్పిత మతములు, లేక లౌకికమైన ఆలోచనల చేత ప్రక్కదారి పట్టింపబడకూడదు. యేసు మాత్రమే మన నాయకుడు, కాపరి మరియు శిరస్సై యున్నాడు, అయియుండవలెను.

### క్రైస్తవులను క్రీస్తు ధర్మశాస్త్రము నుండి విడిపించాడు (2:16, 17)

క్రైస్తవులు ధర్మశాస్త్రము యొక్క నిబంధనల నుండి ఎటువంటి నిర్బంధములేక స్వేచ్ఛగలవారైయున్నారు. ఆహారము, ఉత్సవములు, మరియు సబ్బాతుకు సంబంధించిన కట్టడలు మనకు వర్తించవు. ధర్మశాస్త్రము యొక్క ఆజ్ఞలను ఆయన రద్దుచేసినందుకు

మనము యేసు క్రీస్తుకు కృతజ్ఞతతో కూడిన వందనములు చెల్లింపవలసినవారమై యున్నాము (ఎఫెసీయులకు 2:14, 15).

ధర్మశాస్త్రము సమాప్తము చేయబడినదని చెప్పినప్పుడు, క్రైస్తవులు పాపిష్ఠి జీవితములలో కొనసాగవచ్చునని దాని అర్థము కాదు (రోమీయులకు 6:1–3). యేసు ఒకనికి ప్రభువై యుండకుండునట్లు లేదా వాడు ఆయన ఆజ్ఞలను పాటించకుండా ఉండినట్లు కృప వానిని యేసు నుండి స్వతంత్రుని చేయదు (మత్తయి 28:18–20; యోహాను 14:15, 21; 15:10; 1 కొరింథీయులకు 7:19).

ధర్మశాస్త్రము యేసు ద్వారా ప్రాప్తమగు వాస్తవములకు కేవలము ఒక ఛాయయై యుండినది (హెబ్రీయులకు 10:1). క్షమాపణ రక్తము చిందింపబడుటపై ఆధారపడియున్నదని దేవుడు మోషే ధర్మశాస్త్రము ద్వారా నేర్పించాడు (హెబ్రీయులకు 9:22). యేసు, అనగా వాస్తవమైయున్నవాడు, వచ్చినప్పుడు ఆయన అవసరతను ప్రజలు గుర్తించగలుగునట్లు పాత నిబంధనవారి హృదయములను సిద్ధము చేసినది (గలతీయులకు 3:24, 25).

ఏదిఏమైనా, మోషే ధర్మశాస్త్రము క్షమాపణను సమకూర్చలేదు, ఏలయనగా జంతువుల బల్యర్పణలు పాపమునకు క్షమాపణను కలుగజేయలేక పోయినవి (హెబ్రీయులకు 10:4). ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులముగా తీర్చబడునట్లు, ఒకని క్రియలు పాపరహితమైనవై యండవలసి యుండినది. అయితే ధర్మశాస్త్రము క్రింద నుండినవారందరు పాపము చేసి, క్రియల మూలమున ఎవడును రక్షింపబడజాలడని ఋజువు చేసారు (గలతీయులకు 2:16). క్రియల మూలముగా కాదు, కానీ విశ్వాసము ద్వారానే కలగు రక్షణ మానవాళికి ఆవశ్యకమై యున్నదని దేవుడు ఒక్కసారే నిరూపించాడు. ఆయన అబ్రాహామును – తన తరువాత తరములు దేవుని మార్గములలోనే నడుచుకొనునట్లు వారికి నేర్పించుటకు నీతిమంతుడైన వానిని (ఆదికాండము 18:19) – ఏర్పరచుకొని, వారిని ఆవరించియుండిన దుర్మార్గపు వాతావరణములో నుండి ఆయన సంతతివారిని వేరు చేసాడు (ద్వితీయోపదేశకాండము 7:3, 4). ఇట్టి సానుకూలత వారికి అందుబాటులో ఉండినప్పటికిని, వారు, అన్యజనుల వలె, దేవునికి విరోధముగా పాపము చేసారు (రోమీయులకు 3:9, 10).

ఇశ్రాయేలు ఒక అనుకూలమైన వాతావరణములో అనేక సం॥లు ధర్మశాస్త్రము క్రింద జీవించుటకు వారిని అనుమతించుట ద్వారా, ఏ మానవుడును పాపరహితమైన జీవితమును జీవించలేడని దేవుడు ఋజువు చేసాడు.

**మన అభివృద్ధికి క్రీస్తే మూలాధారమై యున్నాడు (2:19)**

శరీరేచ్ఛలపై గెలుపొందుటకు ప్రాపంచిక తత్వవేత్తలు నిష్ప్రయోజకులే. గనుక అవసరమై యున్న సహాయము కొరకు క్రైస్తవులు యేసు వైపు చూడవలసియున్నది. ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆయనే మూలాధారమై యున్నాడు గనుక తద్వారానే మనము లోకములో ఎదురయ్యే శోధనలకు మృతిచెందగలము.

క్రైస్తవ విశ్వాసికి అవసరమైయున్న ప్రతి విషయమును క్రీస్తు సమకూర్చును. తత్వవేత్తలు గాని లోకములో నున్న సుప్రసిద్ధులైన ఉపదేశకులు గాని యేసు ప్రబోధములకు కలుపుటకు వారి యొద్ద ఏ విషయమైనను లేదు. జాన్ గ్రీన్‌లీఫ్ విట్టియర్ ఇలా వ్రాస్తున్నాడు,

లోకంలో వెదకుచున్నాము సత్యమును,
    ఏరుకొనుచున్నాము మంచివి, నిష్కళంకమైనవి, అందమైనవి;
చూసాము చెక్కబడిన రాతిలో, కాగితపు చుట్టలో,
    ఆత్మయొక్క అన్ని పాత పూల తోటల్లో;
అలసిపోయాము శ్రేష్ఠమైనది వెదుకుచు,
    వెనుదిరిగాము ముగిసిన అన్వేషణతో;
విజ్ఞానులందరు చెప్పినదంతా ...
    ఉన్నది మన తల్లులు పఠించిన గ్రంథంలో ... [22]

ప్రతి సభ్యుడు సంఘాభివృద్ధికి దోహదము చేయుచుండవలెను. క్రైస్తవులు – క్రీస్తుతోను మరియు ఒకరితో నొకరు – కలిగియున్న ద్వంద్వ సంబంధము ఆధ్యాత్మికాభివృద్ధి కొరకు అవసరమైయున్న పోషణను సమకూర్చును. మిస్సోరిలో, *లెవెన్, పాయింట్ రివర్* (పదకొండు కొనల నది), పదకొండు ఊటల చేత నీరు సరఫరా చేయబడుచు, ఈ పదకొండు ఊటలు కలిసి ఒక్క నదిగా తయారగుచున్నది. క్రైస్తవుల విషయంలో దీనికి వ్యతిరేకమైనది సత్యమై యున్నది: ఒక్క ఊట నుండియే అనేక మంది క్రైస్తవులకు అవసరమైయున్న బలము ప్రవహించుచున్నది. మనము యేసు నుండి, మూలాధారమై యున్న వాని నుండి, పోషణ తీసికొని ఒకరికొకరము అందించుకొందుము.

క్రైస్తవ అభివృద్ధికి యేసే నిజమైన మూలాధారమై యున్నాడు. ఆధ్యాత్మిక సత్తువ కొరకు ఆయన తరుగని సరఫరాయై యున్నాడు. ఆయన అన్నిటికి చాలినవాడు, ఎన్నడును మాట తప్పడు, ఎల్లప్పుడు అందుబాటులో నున్నవాడైయున్నాడు. ఆయన వైపు చూచుట ద్వారా, క్రైస్తవులు వారి సొంత అభివృద్ధి కొరకైన అభయమును పొందగలరు మరియు ఇతరులు సహితము క్రీస్తు కొరకు అభివృద్ధి చెందుచున్నట్లు వారికి సహాయము చేయగలుగుదురు.

## క్రీస్తు మనలను మనుష్యుల నియమముల నుండి స్వతంత్రులనుగా చేయును (2:20–22)

క్రైస్తవులు మనుష్యుల ఆజ్ఞలు మరియు బోధలకు మృతిచెందియున్నారు. ఇతరులు జీవించుచున్నట్లు జీవించుటకు, ఇతరుల చేయుచున్నట్లు చేయుటకు, మన ఇరుగుపొరుగుననున్న వారి జీవితములను యేలుబడి చేయుచున్న నియమములను పాటించవలెనని ఆశించుట స్వతస్సిద్ధమైన ఉన్ముఖతయై యున్నది ఇది, “అందరిలో మనమొకరము” లేక “అందరితో పాటు మనము కూడ” అను “గొర్రెదాటు” జీవిత ధోరణియై యున్నది. అధిక శాతం ప్రజలు ఏంకోరుకొంటున్నారో, ఏమనుకొంటున్నారో ఎన్నికలు సూచిస్తాయి. సంఖ్యాధికత్వమను నియమము రాజకీయాల్లోను, జీవితములోని కొన్ని ఇతర విషయాల్లోను అంగీకారము కావచ్చును, కానీ నైతికముగానైతేనేమి ఆధ్యాత్మికముగా నైతేనేమి ఏది సరైనదో ప్రజాభిప్రాయము నిర్ధారించదు. మనము క్రీస్తు కొరకు జీవించు విధానమేమిటో మనకు తెలియజెప్పుటకు పరిశుద్ధ బైబిలొక్కదానికే అధికారమున్నది.

స్వయంనియమిత నిబంధనలు మూర్ఖమైనవై యున్నవి ఎందుకనగా, అవి ఇంద్రియ పిపాసకు విందుచేయు కోరికలను నిర్బంధించజాలవు. అవి నశించు వస్తువుల వాడకమును అదుపుచేయుటకు రూపొందించబడినవి; నా ఆధ్యాత్మికముగా జీవించునట్లు సహాయము చేయగల మహత్యము వాటికి లేదు. దేహ దారుఢ్య నిర్మాణము ఇందుకు ఒక

ఉదాహరణము. కండరములు గరిష్ఠముగా బలమొందవలెనంటే కఠినమైన నిబంధనలు పాటించవలెను, కానీ చూడగానే అత్యధికంగా మనస్సులో ముద్రవేయు దేహ దారుఢ్య నిర్మాణము సహితము ఒక రోజున సమాధిలో నశించిపోతుంది. దేహ దారుఢ్య నిర్మాణము ఆధ్యాత్మిక బలమును ఇవ్వవలెనను నియమమేదియును లేదు. ఈ సత్యమును సంసోను ఉదాహరణంగా చిత్రీకరించుచున్నాడు. అతడు కలిగియుండిన గొప్ప శక్తియంతయు, దేవుని చేత అనుగ్రహింపబడినది, అతడు ఒక నైతికపరమైన బలహీనుడు కాకుండునట్లు అతనిని నిరోధించలేకపోయినది (న్యాయాధిపతులు 14-16 అధ్యాయములు చూడుము). "శరీర సంబంధమైన సాధకము కొంచెముమట్టుకే ప్రయోజనకరమవును గాని దైవభక్తి యిప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను వాగ్దానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమవును" (1 తిమోతి 4:8).

స్వయంకల్పిత మతము జ్ఞానముతో కూడినదైయున్నట్లు మానవునికి ఆకర్షితమైనదిగా కనిపించును. మనుష్యుల మూలమున కల్పింపబడిన ఆచరణముల గూర్చి బహు చక్కని వాదోపవాదములు చేయబడవచ్చును. మానవ దృష్టికోణంలో దేవుని ఏర్పాటు అసాధారణమైనదిగా కనిపించవచ్చును. నయమాను ప్రవక్తయైన ఎలీషాతో ఏకీభవించలేదు (2 రాజులు 5:1-14). ప్రవక్త తీసికొనవలసిన చర్య గూర్చి అతడు ముందుగానే నిశ్చయించుకొన్నాడు. మానవ హేతువాదము చొప్పున, యొర్దాను నదిలో స్నానము చేయుట వలన కుష్ఠ రోగము నయము కాదు - కానీ మానవుని మార్గములు దేవుని మార్గముల వంటివి కావు (చూడు యెషయా 55:8, 9).

మనము ఈ లోక మర్యాదను అనుసరింపక మన మనస్సులను నూతనపర్చుకొనుచు మన శరీరములను సజీవ యాగముగా సమర్పించుకొనుట ద్వారా దేవుని సేవించవలసినవారమై యున్నాము (రోమీయులకు 12:1, 2). మనము ఆయనను మాత్రమే సేవించవలెను మరియు ఆత్మతోను సత్యముతోను (యోహాను 4:24) ఆయనను ఆరాధించవలెను (మత్తయి 4:10), సమస్త సత్యము బయలుపర్చబడినది (యోహాను 16:13); లిఖితపూర్వకముగా నున్నదానిని మనము అధిగమించి పోవునట్లును, మనుష్యుల చేత నియమింపబడిన నిష్ప్రయోజనకరమైన సాంప్రదాయములను మరియు ఆజ్ఞలను అంగీకరించునట్లును మానవ అహంకారము మనలను పురికొల్పకూడదు (మత్తయి 15:7-9; మార్కు 7:6-13; తీతు 1:14). సమస్త పనులను క్రైస్తవులు యేసు నామములో (యేసు అధికారముతో) చేయవలెను (కొలొస్సయులకు 3:17).

---

సూచనలు

[1]Peter T. O'Brien, *Colossians, Philemon*, Word Biblical Commentary, vol. 44 (Waco, Tex.: Word Books, 1982), 141. [2]*రాబోవుచున్న "నిజస్వరూపము" యొక్క ఛాయ యేసు పరిచయము చేసిన ప్రబోధమైయుండునను అభిప్రాయముతో" ఎడుఅర్డ్ స్క్వీజర్ ఏకీభవించలేదు. "ఛాయకు తారతమ్యముగా నిజస్వరూపముగా ఏర్పాటు చేయబడినది క్రీస్తా లేక సంఘమా అను అంశము సంపూర్తిగా అనిశ్చితమైయున్న ఒకే ఒక విషయమై యున్నదని" ఆయన రచించాడు* (Eduard Schweizer, *The Letter to the Colossians: A Commentary,* trans. Andrew Chester [Zürich: Benziger Verlag, 1976: reprint, Minneapolis: Augsburg Publishing House, 1982], 158). ఇంతేగాక, skiaకు ... కొలొస్సయులకు 2:17 తారతమ్యముగా, ఛాయను వదిలిపెట్టు ఒక అధికాంశము యొక్క *"అవాస్తవిక అలంకారము యొక్క స్థిరమైన నిజస్వరూపము,* దేని గూర్చియైతే ఆలోచించుచున్నామో అదే, నిజస్వరూపము*" అనునది ఈ వాక్యభాగములోని అర్థమని*

*బాయెర్ సలహా ఇచ్చుచున్నాడు* (Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker [Chicago: University of Chicago Press, 2000], 984). [3]Ibid., 448. [4]*మత్తయి 8:2; 9:18; 14:33; 15:25; 20:20; 28:9, 17; మార్కు 5:6; లూకా 24:52 చూడుము.* [5]Irenaeus *Against Heresies* 2.32.5. [6]E. K. Simpson and F. F. Bruce, *Commentary on the Epistles to the Ephesians and the Colossians*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1957), 248. [7]Bauer, 459. [8]*"కాదు"/ "లేదు" అను పదము ప్రాచీన వ్రాతప్రతులలో లేదు.* [9]Bauer, 321. [10]O'Brien, 144.

[11]పౌలుకు యేసుక్రీస్తు ప్రత్యక్షమగుట, యేసు పునరుత్థానుడైన తరువాత తత్క్షణ ప్రత్యక్షతలలోని "అన్నిటికి కడపటి" ప్రత్యక్షతయై యుండినది. ఏదిఏమైనా, మరొక సందర్భంలో ప్రకటన గ్రంథంలో క్రీస్తు యోహానుకు ప్రత్యక్షుడైయ్యాడు. [12]Schweizer, 162. [13]Ibid., 164. [14]Robert G. Bratcher and Eugene A. Nida, *A Translators Handbook on Paul's Letters to the Colossians and to Philemon,* Helps for Translators (New York: United Bible Societies, 1977), 70. [15]H. C. G. Moule, *The Epistles to the Colossians and to Philemon,* The Cambridge Bible for Schools and Colleges (Cambridge: University Press, 1893; reprint, 1902), 114-15. [16]Ibid., 115. [17]O'Brien, 150. [18]Moule, 115. [19]Schweizer, 159. [20]O'Brien, 153.

[21]Ibid., 155. [22]John Greenleaf Whittier, "From Graven Stone and Written Scroll," quoted in H. I. Hester, *The Heart of Hebrew History: A Study of the Old Testament* (Liberty, Mo.: William Jewell Press, 1951), 11.